Reg. No. 1118 311553 త్రిదినపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 9-8-43 No. 108

త్వరలోనే హిట్లరుకు పదచ్యుతి

జర్మనీలో వెద్దమార్పులు జరుగు సూచన

సంధికై జర్మను సేనానులు రాయబారాలు ప్రారంభించెదరు

వాషింగ్టను, ఆగస్టు 8:—

ముసొలినీవలె హిట్లరుకును పదచ్యుతి ఆసన్నము కానున్నదని నేడు ఇచ్చటికి వచ్చినవార్త లన్నిటిలోను కలదు.

రాయిటరు ప్రత్యేకవిలేఖరు లిట్లే వ్రాసిరి. అమెరికనుపత్రిక యగు న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను కూడ ఇట్లే వ్రాసినది. అమెరికనుప్రముఖులు ఈవిధముగానే అనుకొనుచున్నారు.

సైనికాధికారులతో హిట్లరు సంభాషణ

రాయిటరుప్రత్యేకవిలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

సైనికాధికారులతోను ప్రభుత్వాధికారులతోను ఇటీవల హిట్లరుదీర్ఘముగా మాట్లాడెన్నవార్త ధ్రువపడినది. జర్మనీలో పెద్దమార్పులు జరుగుననుటకు ఇది నిక్కమైన సూచన. ఇటలీలో అధికారము ముసోలినీ ఫాసిస్టు పార్టీదగ్గరనుండి బడాగ్లియోకు ఇతరసైనికాధికారులకు సంక్రమించెను. జర్మనీలోను ఆ విధముగానే అధికారము హిట్లరునాజీపార్టీనుండి సైనికాధికారుల హస్తగతము కావచ్చును. ఇట్లూహించుటకు ఇతరాధారములు గూడ గలవు. ప్రభుత్వము వదుపుచు నాజీపార్టీ చెలాయించు చుండిన అధికారములు కొన్ని ఇప్పుడు సైనికాధికార వర్గమే చెలాయించుచున్నట్లు తెలిసినది. ముసోలినీవలె హిట్లరును వెంటనే పదవినుండి తీసివేయుట, జరుగకపోవచ్చును. సైన్యమే సర్వస్వతంత్రముగా పరిపాలనసాగించుచు హిట్లరును కొన్నాళ్లు నామకః పదవిలో నుండనీయవచ్చును. హిట్లరు నాజీపార్టీ కేవలము నామమాత్రమగును.

సైనిక ప్రభుత్వ స్థాపన సంధి చేసికొనుట

హిట్లరును బోర్మన్నలే పెట్టుకొని ఈ సైనిక ప్రభుత్వము నాటకమాడుచు మిత్రమండలితో పేరుకు యుద్ధము సాగించుచు ఆత్మరక్షణ ప్రయత్నములోనుండి అనుకూలమైన ముహూర్తము కుదురగానే హిట్లరును త్రోసిరాజనగలదు. ఆ తర్వాత భూసైన్యముల కధిపతియగు కీటెల్‌గారును, నౌకాసైన్యాధిపతి డోనిట్జ్‌గారును, విమానదళాధిపతి గోరింగుగారును ప్రభుత్వముగా ఏర్పడి మిత్రమండలితో సంధికై రాయబారములు ప్రారంభింతురు. ప్రస్తుతము గోరింగుగారు నాజీపార్టీకిని సైనికాధికారులకు మధ్య తగాదాలు తీర్చు మధ్యవర్తిగా నటించుచున్నారు. రాయిటరు ప్రత్యేక విలేఖరు లింతవరకు వార్తలకేగాని పదంతులకెట్టి ప్రాముఖ్యమును ఒసగకుండిరి. పైగా పదంతులు తెలిసినను మూసిపెట్టుచుండిరి. అటువంటివా రిప్పుడు జర్మనీలో కదలిక పుట్టినదనియు, కొలది వేలలలో హిట్లరు పతనము తప్పదనియు గట్టిగా చెప్పుచున్నారు.

అమెరికపత్రికల వ్యాఖ్యానం

హిట్లరు తన కేంద్రస్థానమున సైనికాధికారులతోను ప్రభుత్వాధికారులతోను సంభాషణలు జరిపెనువార్త జర్మను రేడియో ప్రకటనవల్ల ధ్రువపడగానే, జర్మనీలో త్రోత్తర పరిణామము కలుగుననియు హిట్లరు శకమంతరించుననియు అమెరికను పత్రికలు వ్యాఖ్యానముచేయుటకు ప్రారంభించినవి. న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూనుపత్రిక పలవాయేమనగా "త్వరలోనో కొంచెం ఆలస్యంగానో జర్మనీలో హిట్లరుప్రభ చెడిపోయి జర్మనీ సంధికోరుట సంభవించును. అటువంటి సూచనలు స్పష్టముగ కనుపించుచున్నవి. అట్టి స్థితిగతు లుదయించునపుడు యూరోపు పునర్నిర్మాణభారము మిత్రదేశములపైన పడును. ఈ మహాబాధ్యతను అచ్చుగా చర్చిలు రూజ్వెల్టుగార్లు నిర్వర్తింపజాలరు. ఫ్రాన్సు, యూరోపులోని చిన్న దేశములు, రష్యా, బిటిషుసామ్రాజ్యము అత్యావసరము. అప్పుడు ఏకముఖముగా కార్యములు జరుపుటకుగాను ఇప్పటినుండి ఒడంబడిక కుదుర్చుకొనుట మంచిది. చర్చిలు రూజ్వెల్టుగార్లు కొలదిరోజులలో సమావేశకుకానున్నారు. ఆ సమావేశమునకు రష్యా ప్రధానియగు స్టాలినునుకూడ ఆహ్వానించుట, మేలు."

అమెరికను ప్రముఖుల అభిప్రాయం

అమెరికన్ సైనికోద్యోగి ప్రముఖులును విదేశాంగకార్యాలయ ఉన్నతోద్యోగులును కూడ జర్మనీ మార్పుకాబోవుచున్నదనే అభిప్రాయపడిరి. యుద్ధంలో జర్మనీకి చేజారుచున్న ఓటముల ఫలితంగా హిట్లరును అతని అనుచరులలో కొందరును పదభ్రష్టులు కావచ్చునని జర్మనీలోనే మధ్యతరగతివారును ధనవంతులును కూడ అనుకొనుచున్నట్లు తటస్థదేశముల ద్వారా వచ్చిన వార్తలవల్లను రహస్యవార్తలవల్లను తెలియవచ్చినది.

పట్టణములు ఖాళీ

బర్లినునుండి మాత్రమే కాక జర్మనీలో బాంబులు పడుటకు తగినకారణముగల పట్టణము లన్నిటినుండియు ప్రజలు తండోపతండములగ వెడలిపోవుచున్నారు. హాంబర్గు ఇందుకు ఉదాహరణము.

జర్మనీకి జపానుసహాయపడజాలదు

జపాను సహాయపడి జర్మనీని ఓటమినుండి తప్పింపగలుగునని తలచుట కాధారము లేదని మాంచెస్టరు గార్డియన్ అను లండను పత్రిక సంపాదకీయంలో ఇట్లు సిద్ధాంతము చేసెను: "జర్మనీ తన బలహీనత గుర్తెరిగి జపానుసహాయమును అర్థించుచుండవచ్చును. హిట్లరుకును జర్మనీలోని జపాన రాయబారికిని సంభాషణలు జరిగినవని ఇటీవల తెలిసినను సమాచారము ఈ [illegible] కుదురుకొన్నదా, లేదా మన్నంత వరకే నిజము. [illegible] పడిపోయిన మిత్రమండలిబలము యూరపుపై తిరుగును అని జపానును జర్మనీ [illegible]చ్చరించి తనకు సహాయము చేయవలసిన అవశ్యకతను బోధించుచుండవచ్చును. రష్యాపై దండెత్తవలెనని జపానును కోరియుండవచ్చును. జపాను అట్లు చేయునని తలచుటకిదివరకున్న ఆధారములుకూడ ఇప్పుడు లేవు. ఒకవేళ అట్లుచేసినను మిత్రమండలికే అందువల్ల ఆనుకూల్యమెక్కువ. జపాను రష్యాపైన యుద్ధము ప్రకటించినచో రష్యా తన ముఖ్యస్థలములను బ్రిటను అమెరికాలకు వశపరచుటకు సంకోచించును. రష్యా తూర్పు అగ్రము జపానుకు సమీపమగుటచేత అచటినుండి జపాను దేశముపైనకే విజృంభించుటకు బ్రిటను అమెరికాలకు దివ్యమైన అవకాశము లభ్యమగును."

ఫిన్లాండు సంధికోరునా?

హిలిసింకిలో ఫిన్లాండు ప్రముఖుల సమావేశం

లండను, ఆగస్టు 9:—

ఇటలీలో ముసోలినీగతి, యుద్ధంలో జర్మనీ అపజయములు చూచి ఫిన్లాండు యుద్ధముచేయుట లాభసాటిగాదని భావించుచున్నట్లున్నది. జర్మనీతో ప్రమేయం లేకుండ మిత్రమండలితో ప్రత్యేకంగా సంధి చేసికొనుటకును ఫిన్లాండు ప్రభుత్వం త్వరలో జెలిపరచవచ్చును. హిలిసింకిలో ఫిన్లాండు అధ్యక్షులు ఇతర ప్రముఖులను రావించి మాట్లాడిరి. పైవిషయమే ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలియుచున్నది. ఆదేశపు సర్వసేనానియగు మానర్‌హీంగారు సమావేశమునకు హాజరైరో లేదో తెలియదు. జర్మనీ ఓడుచు రష్యా గెలుచుచున్న సందర్భములో, జర్మనీపక్షమునకండి రష్యాతో పోరుట అపాయకరమని ఆదేశము గ్రహించుటలో ఆశ్చర్యమేమియు లేదు.

రోం అరక్షితనగరం?

త్వరలో ప్రకటన వెలువడవచ్చును

జ్యూరిచ్, ఆగస్టు 9:—

ఇటలీ ముఖ్యపట్టణమగు రోములో ప్రభుత్వమునాని సేనగాని లేకుండ తొలగించినానని అరక్షిత నగరంగా ప్రకటించునట్లును, ఆ నగరంమీద మిత్రమండలి బాంబులు వేయకుండునట్లును, ఒక ఏర్పాటు కుదురుటకై రాయబారములు జరుగుచున్నవి. అవి ఫలప్రదమగు సూచనలు కలవు.

బల్గేరియాలో విమానదాడుల భయం

లండను, ఆగస్టు 9:—

తమ ముఖ్యపట్టణమగు సోఫియాపై మిత్రవిమానదాడులు జరుగునను భయమువేత అచ్చట నున్న ఇతరదేశముల రాయబారులను 10 మైళ్ల దూరమునగల చాంకిరియా అనుచోటుకు పోవలసినదని బల్గేరియా ప్రభుత్వము సలహా యిచ్చెను.

ఎమెరి వైఖరి—

సారెన్సను ఆశ్చర్యము

మాంచెస్టరు, ఆగస్టు 7:—

నేడు మాంచెస్టరు గార్డియను పత్రికకు లేఖ వ్రాయుచు పార్లమెంటు నందలి లేబర్ పార్టీ సభ్యుడగు రెజినాల్డు సోరెన్సన్ గారిట్లు చెప్పుచున్నాడు:—

గాంధిగారికిని ఇండియా ప్రభుత్వసారోండిపార్టుమెంటుకును జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములలోని విషయములను బయటబెట్టుటకుగాని, బహిరంగముగా ప్రకటన చేయునవకాశమును గాంధి మున్నగు కాంగ్రెసు నాయకుల కొసంగుటకుగాని వీలులేదని ఇండియా మంత్రి చెప్పుట ఆశ్చర్యము కలుగజేయుచున్నది. స్వేచ్ఛాప్రియులును, ప్రస్తుత ప్రతిష్టంభనము తొలగింపగోరుచున్నట్లు ప్రకటించువారును దుర్భరమగు ఈ స్థితికి అసమ్మతి దెలుపకుండు టత్యంతశోచనీయము అత్యవసరమగు స్థితి యేర్పడుటచే, స్వాతంత్ర్యరక్షణమునకును, మానవకళ్యాణమునకును మనము అధ్యాత్మిక స్థైర్యమును ప్రదర్శించి, సమస్యాపరిష్కారమునకు సాధనభూతమగు చర్య గైకొనవలసియున్నది.

సమర్థింపకొన వీలులేదు

భారతదేశం విషయమై గైకొనుచున్న శ్రద్ధసరు ముఖ్యముగాలేదు, కాదని ఎమెరీగారు చెప్పు జబాబులకు ఆందోళన దెలిబుచ్చుచున్నందుకును సారెన్సన్ గారు మాంచెస్టరు గార్డియనుకు కృతజ్ఞత దెలిపి ఈ విధముగా సెలవిచ్చినట్లు జరిగినదని ప్రశ్నించిన మీదట సారెన్సనుగారిట్లు వ్రాయుచున్నాడు:—

స్థితిగతులు చాలా హాస్యాస్పదముగా నున్నవి. కాంగ్రెసు నాయకులను విమర్శించుచున్నారు, ఖండించుచున్నారు. కాని జబాబు చెప్పుటకుగాని, కార్యసాధనకు గడంగుటకుగాని కాంగ్రెసు నాయకుల కవకాశ మొసంగుట లేదు. చట్టసమ్మతమని పెద్ద పేరులు చెప్పుచు కాంగ్రెసు నాయకుల నోళ్లు మూయుటను మనము సమర్థింపవచ్చును. కాని మన ఆత్మసంతృప్తిని, సమస్యా పరిష్కార విషయమున మనము చూపుచున్న అసమర్థతను ఏ విధముగాను సమర్థించుకొనజాలము. మన పనికి లజ్జలేదా, పశ్చాత్తాపమైనను కలుగుచో యిందుకు తగిన నిదర్శనమును మనము చూపుట అత్యవసరము.

కర్తవ్యము

కాంగ్రెసు నాయకులను యికముందుగూడ చెరసాలలలో నుంచుటవసరమని ప్రభుత్వమువారు తలచినప్పటికి, నాల్గుపనులు వారు చేయుటవసరము. అవి యేవనగా: (1) హోం డిపార్టుమెంటుతో గాంధిగారు జరిపిన ఉత్తర ప్రత్యుత్తరములను ప్రకటించుట, (2) బహిరంగ ప్రకటనలు చేయుటకు గాంధిగారికిని, ఇతర కాంగ్రెసు నాయకులకును అవకాశ మొసంగుట, (3) కాంగ్రెసేతర నాయకులు కాంగ్రెసు నాయకులను కలిసికొని మాట్లాడుట కవకాశ మొసంగుట, (4) కొరడాదెబ్బల శిక్షను రద్దుచేయుట.

ఆడ్రానోపతనం-ఆక్సిసుసేనల ఉపసంహరణ

లండను, ఆగస్టు 8:—

అడ్రానోపట్నంలోకి ఎట్టి ప్రతిఘటనా లేకుండానే మిత్రసేనలు నిరాఘాటంగా ప్రవేశించెనని పాటర్నో నుంచి రాయిటర్సు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

బ్రాంబెవశమైనది

ఆల్జీర్సులోని మిత్రమండలి కేంద్రము నుండి వెలువడిన అమెరికన్ ప్రకటన:- ఎట్నా శిఖరం వైపుకు పురోగమనము క్రమముగా సాగుచున్నది. అడ్రానో, బెల్పాసో, బయాంకవిల్లాలు ఎనిమిదవసేనకు లొంగిపోయినవి. ఏడవసేనకు అంతటా తీవ్రమైన ప్రతిఘటన తగులుచున్నది. అయిననూ ఆసేన ట్రాయినా ప్రాంతంలో కొంచెం పురోగమించింది.

అడ్రానో ప్రాధాన్యం

అడ్రానో 8 వ సేనకు లొంగిపోయినది. సిసిలీలో తూర్పునుంచి పడమరకు పోయే రోడ్డుపై ఈనగరం ఉన్నది. ఇక్కడనుంచి ఆరోడ్డుమెస్సీనావైపుకు, కటానియా వైపుకు చీలిపోవుచున్నది. ఈ పట్నంమిత్రసేనలవశమ స్వాధీనంతో ఈ రోడ్డులో ఆ ఖరు స్థానం గూడా అక్షసేనలు కోల్పోయినవి. ఇంతటితో కటానియాకు పశ్చిమంగా ఏమైనా అక్షసేనలు మిగిలిపోతే వాటికి తప్పించుకొనిపోయే మార్గంలేదు. అడ్రానోపట్నం జనాభా 23,000.

మెస్సీనా జలసంధివైదాడులు

ఉత్తరాఫ్రికానుంచి రాయిటర్సు విలేఖరి ఇట్లు వ్రాస్తున్నాడు:—

మెస్సీనా జలసంధిలోని శత్రుబలాలపై విమానదాడి తీవ్రతరం చెయ్యటానికి సన్నాహాలు జరుగుతున్నవి.

సైనిక నివహములు ఈ ప్రాంతములకేంద్రీకరింపబడుచున్నవి. మెస్సీనా ప్రాంతములు నిన్న మిత్రవిమానములు వేగు చూచివచ్చెను. దినమంతయూ శత్రు ప్రతిఘటన చాలతక్కువగా నుండెను. అది తెక్కజేయ తగినదికాదు. ఇటలీ భూభాగము చిరతీవ్రమైన విమానదాడుల జరిగెను. మెస్సీనా నౌకా కేంద్రానికి వచ్చే సప్లయిమార్గముల శోధించుటకు మిత్ర విమానాలు కృషిచేసెను. ఇటలీలోనికి పోవు పెద్ద రహదారి రోడ్డును కలపకుండ పనిరాకుండ చేయుటకు విమానదాడులు జరిగినవి.

ఆక్సిసుసేనల ఉపసంహారం

మెస్సీనా జలసంధి కిరువైపుల నుండి నౌకలలో తమ సేనలను ఇటలీలోనికి తీసికొనిపోవ ఆక్సిసువారు ప్రయత్నించుచున్నారు. బ్రాంబెను అష్టమసైన్యం పట్టుకొనుటవల్ల అక్షకేంద్రమైన రండాజోకు ముప్పువచ్చినది. కటానియాను ఉత్తరమున ఉపసంహరించుకొనుచున్న జర్మను సేనలకు కూడా ఉపద్రవము వచ్చినది.

అక్షవిమానాశ్రయాలు వశమైనవి

మాల్టాపై దాడి సలుపుటకు జర్మనులు నిర్మించిన ప్రధానాశ్రయం గెర్బిని, మరి 15 విమానాశ్రయాలు పూర్తిగా మిత్రసేనల వశమైనవి.

ఉత్తర యూరోపు దండయాత్ర

సాధ్యాసాధ్యాల చర్చ

వాషింగ్టను, ఆగస్టు 8:—

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను అనుపత్రిక మిత్రమండలి ఏవిధంగా జర్మనీపై దెబ్బకొట్ట గలుగునను విషయమును ఇట్లు చర్చించుచున్నది: "రష్యానుండి 60 జర్మను డివిజనులను, జర్మనీ నవసరించుచున్న దేశముల డివిజనులు ఇరవై యింటిని పశ్చిమ యూరోపు భాగమునకు మిత్రమండలి ఆకర్షించినపుడు గాని అది రెండవరంగమును పించుకొనవదని రష్యా ఇదివరకే నిర్వచనము చేసెను. అందుకు కలసినంత సైన్యమును మిత్రమండలి, బ్రిటనునుండి ఉత్తరాఫ్రికా ద్వారా పడమటి యూరోపు దక్షిణభాగంలోనికి చొప్పించగలుగునా? ఇంతదూరం ఇంతసేనను చెర్చుటకు వలసినన్ని నావలెచ్చుట లభించును? ఇది సాధ్యమని తోచదు. సిసిలీవంటి చిన్నదీవిలో యుద్ధము సాగించుటకే సైనికులను సప్లయిలను కొనివచ్చుటకై ఎక్కడలేని నావలు కావలసి వచ్చెను.

కాబట్టి మిత్రమండలి పడమటియూరోపు ఉత్తరభాగము మీద దాడి సెయలుటకు మాత్రమే పీలుకనిపించుచున్నది. ఉత్తర ఆఫ్రికాద్వారా సేనలు సప్లయిలు పోవలసిన పశ్చిమ యూరోపుదక్షిణ భాగంవలె కాకకు ఉత్తరభాగము బ్రిటనుకు చాలా సమీపముగా నున్నది."

ఇటలీలో జర్మనుల యుద్ధసన్నాహాలు

ఇటలీ అంతటను అందులో ముఖ్యంగా బాంబార్డి వెనిస్ రాష్ట్రాలలో మిత్రమండలితో యుద్ధము కొనసాగించుటకు సన్నాహములు సాగుచున్నవి. జర్మను సైనికులు చాలామంది వచ్చియున్నారు.

ఇటలీ ప్రభుత్వవశపడ

"శత్రువులవత్తిడివిపరీతమైందువల్ల ఇటలీ జర్మనీసేనలు మరికొంత వెనుకకు తగ్గవలసి వచ్చినది. సిసిలీలో మరికొంతభాగం శత్రువుల వశమైందని ఇటాలియన్ ప్రభుత్వప్రకటన చెబుతోంది.

రోంరేడియో కథనం

వైప్రకటన వెలువడిన అనంతరం రోం రేడియో ఇల్లా చెప్పింది:-"సిసిలీలో బ్రిటను అమెరికను సేనలు అడ్డుగిడి ఎనిమిదిరోజులైనది. పోరు తీవ్రమైనది. అక్షసేనలు విసుగు విరామములేక పట్టుదలగా పోరాడుచున్నవి. ట్రానియారంగంలో కేగల్‌బుటో సెంట్సుగైస్ ప్రాంతాల శత్రుప్రతిఘటన హెచ్చుటవల్ల మనసేనలు కొంతభాగాన్ని వదలివెయ్యవలసివచ్చింది. కరోనియా, ఎట్నా పర్వతప్రాంతాల మనసేనలు నూత్న స్థావరములకు మరలినవి. గత ఎనిమిదిరోజుల్లో ఈరంగంలో పోరాటం తీవ్రతరమైనది.

పిల్లలు తమ శక్తిని మించి పెరుగు నప్పుడు

త్వరగా ఎదుగుపిల్లలపోషణ, పెరుగుటతో సమముగా జరుగవలెను. అట్లు జరుగనిపక్షమున, పిల్లలుక్షీణులునై, పాలిపోయి నీరసించి, శక్తిని కోల్పోయి ఆహారమందు ఆసక్తిలేనివారలై యుందురు.

ఈ యధికపోషణకొఱకు డాక్టర్లకును, దాదులకును, హార్లిక్సుకంటె నుత్తమమైన పదార్థ మేదియు దొరకదు. అది ముఖ్యములైన ఆహార పదార్థములను జీర్ణమగుపద్ధతిని దొరకునట్లుజేసి మాంసమును, కండరములను, ఎముకలను పోషించును. పిల్లలు ఆటలయందును, చదువునందును న్యాయపరచు శక్తినంతయు హార్లిక్సు తిరిగి సమకూర్చును. తన రుచికరమైన పరిమళముద్వారా హార్లిక్సు పిల్లల ఆకలిని పెంపొందించి ఉత్తేజపరచుటచే పిల్లలు తమ ఆహారమునుండి హెచ్చుశక్తిని పొందగలుగుచున్నారు. చాలమంది బాలబాలికలు యీక్లిష్టకాలమునందు, ఆటపాటలయందును, చదువునందును పొందు జయమునకు హార్లిక్సును సేవించుటవలన కలిగిన అధికమగు బలము, శక్తియు కారణములు. మీమామూలు గుళాణములో గాని (స్టోరు) కెమిస్టువద్దగాని హార్లిక్సునుగూర్చి వేడి వాకబుచేయుడు.

HORLICKS

హార్లిక్స్ శరీరమును వృద్ధిపొందించును

H. 4140

రష్యా యుద్ధం:

బాల్కనులవంకకు రష్యను పురోగమనం?

ఖార్కావు ఆక్రమణం ప్రధానోద్దేశ్యముకాదు

మాస్కో, ఆగస్టు 9:—

నేటివార్తలవల్ల ఒక త్రోత్తసంగతిబోధపడినది. యూక్రేనులో ఖార్కావు నగర ఆక్రమణమునే ప్రధానంగా పరమార్థిగా పెట్టుకొని రష్యనులు పనిచేయుచున్నట్లు లేదు. ఖార్కావునుండి పడమరగా పోవు రైలుమార్గములను పట్టుకొనుటకు ఎక్కువగ పాటుపడుచున్నట్లున్నది. ఈ రైలుమార్గములమీదుగా మొదట నీపరువదిని చేరుకొనుటకు వారి ఊహ. నీపరుకు ఇంకను పడమరనున్న నీస్టరునదిని చేరుకొన్నచో, పోలాండును బాల్కనుదేశములను సమీపించినట్లగును. ఈ ప్రాంతమున రష్యను బ్రిటిషు అమెరికను సైన్యములు కలిసికొని యుద్ధముచేయుచు జర్మనీపైకి రావచ్చును. ఇటువంటి పెద్దయెత్తు ఏదో ఉన్నదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి గట్టిగా చెప్పుచున్నాడు. త్వరలో అది బయటపడగలదు. రష్యనుల మహోద్ధతి ఖార్కావు మీదలను కొన్ని నగరముల ఆక్రమణమువరకు మాత్రమే పరిమితమైనదికాదు.

ఖార్కావు ఖాళీచేయుటకు జర్మను సంసిద్ధత

ఖార్కోవును ఏ నిమిషము ఖాళీచేయవలసివచ్చిన ఆ నిమిషము ఖాళీచేయుటకు జర్మనులు సిద్ధముగానే యున్నారు.

బియల్గరాదునుండి పడమరగా ఒక రష్యనుసేనయు, నైరృతిగా ఒక రష్యా సేనయు ఖార్కావుపైకి నడచుచున్నవి. ఖార్కావుకు ఆగ్నేయమునగల రష్యను సేన అక్కడినుండి ఆనగరమును సమీపించుచున్నది. ఈ విధముగా మూడువైపులనుండి శత్రువు కలదు. బియల్గరాదుకు పడమరనుండి వచ్చు సైన్యము నైరోరనును నైరృతి వచ్చు సైన్యము స్కోర్జెజ్జా, బోగోడుఖాయి, స్కెన్నోయీలను పట్టుకొనెను. స్కెన్నోయీ ఖార్కావుకు 22 మైళ్ల వాయవ్యము.

ఖార్కావు-కీవుమార్గము

స్కెన్నోయీ ఖార్కావు-సుమీ రైలుమార్గమునకు ఏడుమైళ్ల దూరంమాత్రమే. సుమీమీదుగా కీవునగరమునకు ఒకమార్గము పోవుచున్నది. అది శీఘ్రముగా సోవియటు వశమగునట్లున్నది. ఖార్కావునుండి ఉత్తరంగాను వాయవ్యంగాను పోవు మూడు రైలుమార్గములను రష్యనుల ఆధీనమునకు రాగలవు.

బోగోడుఖోవ్ ఖార్కావు - సుమీ రైలు మార్గము మీదనే యున్నది.

నైరోరను సమీపమున బ్లోమయాపిన రేవ్కాను గూడ శత్రువు వదులుకొనెను. యూక్రేనులో ఈ ప్రాంతమున 108 శత్రు విమానాలు కూల్చబడినవి.

బ్రియాన్స్కవంకకు పురోగమనము

ఓరెలునుండి పడమరగాను వాయవ్యముగాను బయలుదేరిన సోవియటు సైన్యమును, ఓరెలుకు దక్షిణమున క్రామీనుండి బయలుదేరిన సోవియటు సైన్యమును రెండు వైపులను వచ్చి బ్రియాన్స్కు నగరములోని శత్రుబలమును నొక్కివేయగలవు. ఈ కత్తెర వ్యూహ మమోఘముగా కానుచున్నది. క్రామీకి పడమర నెజ్జిలో స్వాధీనమైనది. త్రోత్తగా వారికి నిన్న చిక్కిన వంద స్థలములలో ఇది ముఖ్యము. వెయ్యిమంది జర్మను లిచ్చట మడిసిరి.

రెండువైపులనుండి, వచ్చి ఒకచోట పైపడి దానిని లోబరచుకొను యుద్ధతంత్రమును ఖార్కావు బ్రియాన్స్కల రెండిటి విషయమునను రష్యనులు అవలంబించుచున్నారు. ఈయుద్ధతంత్రమును జర్మనులకన్న రష్యనులే బాగా అలవరచుకొనిరి.

బాధ్యతయై యున్నది. భారతదేశమునందలి ఆహారసమస్య చాలా గొప్పది. చాలా క్లిష్టమైనది. ఈ కారణముచేత ప్రయివేటు వ్యక్తులు సమస్యను పరిష్కరింప ప్రయత్నించు టెంతో ప్రశంసనీయమైనను, ఎంతో వాంఛనీయమైనను ఈ ప్రయత్నములవల్ల కొన్ని ప్రాంతములలో నేర్పడిన దుర్భరగుస్థితి తొలగజాలదు.

పశువధ మానవలెను

గోవులను, స్త్రీకాయమునకు ఉపకారపడుచున్న సర్పములను ఆహారముకై చంపకుండచేయవలెనని మరియొక తీర్మానము ఇండియా ప్రభుత్వమువారిని కోరెను.

బాల్కనులవంకకు రష్యను పురోగమనం?

ఖార్కావు ఆక్రమణం ప్రధానోద్దేశ్యముకాదు

మాస్కో, ఆగస్టు 9:—

నేటివార్తలవల్ల ఒక త్రోత్తసంగతిబోధపడినది. యూక్రేనులో ఖార్కావు నగర ఆక్రమణమునే ప్రధానంగా పరమార్థిగా పెట్టుకొని రష్యనులు పనిచేయుచున్నట్లు లేదు. ఖార్కావునుండి పడమరగా పోవు రైలుమార్గములను పట్టుకొనుటకు ఎక్కువగ పాటుపడుచున్నట్లున్నది. ఈ రైలుమార్గములమీదుగా మొదట నీపరువదిని చేరుకొనుటకు వారి ఊహ. నీపరుకు ఇంకను పడమరనున్న నీస్టరునదిని చేరుకొన్నచో, పోలాండును బాల్కనుదేశములను సమీపించినట్లగును. ఈ ప్రాంతమున రష్యను బ్రిటిషు అమెరికను సైన్యములు కలిసికొని యుద్ధముచేయుచు జర్మనీపైకిరావచ్చును. ఇటువంటి పెద్దయెత్తు ఏదో ఉన్నదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి గట్టిగా చెప్పుచున్నాడు. త్వరలో అది బయటపడగలదు. రష్యనుల మహోద్ధతి ఖార్కావు మీదలను కొన్ని నగరముల ఆక్రమణమువరకు మాత్రమే పరిమితమైనదికాదు.

ఖార్కావు ఖాళీచేయుటకు జర్మను సంసిద్ధత

ఖార్కోవును ఏ నిమిషము ఖాళీచేయవలసివచ్చిన ఆ నిమిషము ఖాళీచేయుటకు జర్మనులు సిద్ధముగానే యున్నారు.

బియల్గరాదునుండి పడమరగా ఒక రష్యనుసేనయు, నైరృతిగా ఒక రష్యా సేనయు ఖార్కావుపైకి నడచుచున్నవి. ఖార్కావుకు ఆగ్నేయమునగల రష్యను సేన అక్కడినుండి ఆనగరమును సమీపించుచున్నది. ఈ విధముగా మూడువైపులనుండి శత్రువు కలదు. బియల్గరాదుకు పడమరనుండి వచ్చు సైన్యము నైరోరనును నైరృతి వచ్చు సైన్యము స్కోర్జెజ్జా, బోగోడుఖాయి, స్కెన్నోయీలను పట్టుకొనెను. స్కెన్నోయీ ఖార్కావుకు 22 మైళ్ల వాయవ్యము.

ఖార్కావు-కీవుమార్గము

స్కెన్నోయీ ఖార్కావు-సుమీ రైలుమార్గమునకు ఏడుమైళ్ల దూరంమాత్రమే. సుమీమీదుగా కీవునగరమునకు ఒకమార్గము పోవుచున్నది. అది శీఘ్రముగా సోవియటు వశమగునట్లున్నది. ఖార్కావునుండి ఉత్తరంగాను వాయవ్యంగాను పోవు మూడు రైలుమార్గములను రష్యనుల ఆధీనమునకు రాగలవు.

బోగోడుఖోవ్ ఖార్కావు - సుమీ రైలు మార్గము మీదనే యున్నది.

నైరోరను సమీపమున బ్లోమయాపిన రేవ్కాను గూడ శత్రువు వదులుకొనెను. యూక్రేనులో ఈ ప్రాంతమున 108 శత్రు విమానాలు కూల్చబడినవి.

బ్రియాన్స్కవంకకు పురోగమనము

ఓరెలునుండి పడమరగాను వాయవ్యముగాను బయలుదేరిన సోవియటు సైన్యమును, ఓరెలుకు దక్షిణమున క్రామీనుండి బయలుదేరిన సోవియటు సైన్యమును రెండు వైపులను వచ్చి బ్రియాన్స్కు నగరములోని శత్రుబలమును నొక్కివేయగలవు. ఈ కత్తెర వ్యూహ మమోఘముగా కానుచున్నది. క్రామీకి పడమర నెజ్జిలో స్వాధీనమైనది. త్రోత్తగా వారికి నిన్న చిక్కిన వంద స్థలములలో ఇది ముఖ్యము. వెయ్యిమంది జర్మను లిచ్చట మడిసిరి.

రెండువైపులనుండి, వచ్చి ఒకచోట పైపడి దానిని లోబరచుకొను యుద్ధతంత్రమును ఖార్కావు బ్రియాన్స్కల రెండిటి విషయమునను రష్యనులు అవలంబించుచున్నారు. ఈయుద్ధతంత్రమును జర్మనులకన్న రష్యనులే బాగా అలవరచుకొనిరి.



శ్రీ బి. డి. ప్రసాదరావుగారు
బి.ఎ., బి. ఎల్., వయసు. 37 సం॥లు

4-8-43 వ తేదీన మధ్యాహ్నం గం॥ 8 లకు మచిలీపట్టణములో వారి స్వగృహమందు, భార్య, నల్గురు కుమార్తెలు, యిద్దరు కుమారులు, బంధువులు, మిత్రులను విడిచి హృద్రోగముచే దివంగతులైరి. జిల్లా కలెక్టరు, జిల్లా జడ్జి, జిల్లాపోలీసు సూపరింటెండెంటు, డిప్యూటీ సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, మొదలగు పెక్కుమంది యుద్యోగస్థులును న్యాయవాదులు, పురప్రముఖులును విచ్చేసి తమ సంతాపమును వెలిబుచ్చిరి.

ప్రసాదరావుగారు, మచిలీపట్టణములోను ప్రసిద్ధ న్యాయవాది. మద్రాసులోని వేల్ ఫిర్చర్స్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డులో సభ్యుడు; మచిలీపట్టణం శ్రీకృష్ణా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ సెక్రటరీ; జిల్లా యుద్ధ సంఘ సభ్యుడు; లెర్నింగ్ ఉపసంఘ కార్యదర్శి; మచిలీపట్టణ మినర్వాటాకీస్ నిర్వహణంలో మిక్కిలి శ్రద్ధతీసుకొనేవారు. తేటు పి. వి. దాస్‌గారి ఎస్టేటుకు మానేజింగ ఎగ్జిక్యూటరు. కృష్ణా జిల్లాబోర్డుకు లీగల్ అడ్వయిజరుగా నుండిరి. మచిలీపట్టణం బ్రహ్మసమాజము ట్రస్టీలలో నొకరు. వీరు కళావంతుల సంఘమునకు చెందినవారు. స్వసంఘోద్ధరణకు, సంస్కృతికి వీరెంతో పాటుపడిరి. ఈ మధ్య మారుమూల పల్లెటూళ్లకు గూడ పోయి యుద్ధనిధి వసూలుకు మిక్కిలి శ్రద్ధవహించిరి

టెండరు నోటీసు

త్రాడిపత్రివద్ద పెన్నారు నదిపై నీరు తెనకు కలియు రోడ్లనుపేసి, కంకర వేయుటకు క్రొత్త టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ది 21-8-43 వ తేదీ మధ్యాహ్నం గం 3 లవరకు, అనంతపురం జిల్లాబోర్డు ఇంజనీరుగారిచే తీసుకొనబడును (అంచనా మొత్తము రూ 37,880/- లు.) మొత్తముల షెడ్యూలు, ఇతర డాక్యుమెంటులకు ఇరిజనీరుగారివద్ద పెట్టు ఒకటింటికి రూ. 1/- చొప్పున చెల్లించి తీసుకొనవచ్చును. సదరు డబ్బు వాపసు చేయబడదు.

అనంతపురము, ది 7-8-43. } జి. వెంకటాచలం, జిల్లాబోర్డు ఇంజనీరు.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

దూదిబేలుల చార్జీల షరతులమార్పు

ప్రస్తుతము, 1943 సం॥ మార్చి 26 తేదీన ప్రత్యేకముగా ప్రకటించిన ప్రకారము, ఒక్క ఘన అడుగులో 28 పౌండులకు తక్కువ లేకుండా ప్రెస్సుచేయబడిన దూది బేళ్లు, పూర్తిగా ప్రెస్సుచేయబడినట్లున్న, 10 పౌండ్ల నుంచి 28 పౌండ్ల లోపుగా ప్రెస్సుచేయబడినవి సగము ప్రెస్సు కాబడినట్లున్న, 10 పౌండులకు తక్కువగా ప్రెస్సుచేయబడినవి పదులుగా ప్రెస్సు చేయబడినట్లున్న పరిగణింపబడి ఆవిధముగా దూది బేలులకు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే మీద చార్జీ వసూలుచేయబడుచున్నది.

1943 సం॥ అక్టోబరు 1వ తేదీ లగాయతు యీ తాత్కాలిక యేర్పాటు రద్దుపరచబడును. పదవ తేదీనుంచి, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేమీద దూదిబేలులకు, ఒక ఘన అడుగులో 35 పౌండ్లకుపైగా ప్రెస్సుచేయబడినప్పుడే పూర్తిగా ప్రెస్సుచేయబడినట్లును, 10 పౌండులనుంచి 35 పౌండ్లవరకు ప్రెస్సు చేయబడినవాటికి సగం ప్రెస్సు చేయబడినట్లును, 10 పౌండులకు తక్కువగా ప్రెస్సు చేయబడిన వాటికి పదులుగా ప్రెస్సు చేయబడినట్లును పరిగణింపబడి ఆవిధముగా చార్జీ చేయబడును.

మద్రాసు } టి. స్టీఫెన్‌సన్,
5.8.43 } వాణిజ్యమర్షియల్ మానేజరు.

నోటీసు

సిగరెట్ల యోజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యోజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితముగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-62)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ శు॥ నవమి
1943 సం॥ ఆగస్టు 10 మంగళవారం
మం॥ న మ 3-22 అనూ రా 12-37
వర్జ్యం లె 6-0 వు.
శు॥ దశమి ఆగస్టు 11 బుధవారం
బు॥ ద మ 1-51 జ్యేష్ఠ రా 11-44 శేష
వర్జ్యం ఉ 7-34 వు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ శు॥ అష్టమి
సోమవారము

రామనాథన్‌గారి రాజకీయాలు

దేశకాలాబాధితమైన సార్వత్రిక ధర్మసూత్రాలను తెగడటమూ, ప్రజానుకూలురైన నాయకులను విరసించటమూ దేశంలో కొందరికి వేడుకగానో, వాడుకగానో ఏర్పడిపోయింది. రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యుడైన డాక్టరు అంబేద్కారుగారు కొన్ని నెలల క్రితం గాంధీనాయకత్వాన్ని ఖండిస్తూ అనుదాత్తమైన ప్రసంగం నొకటి చేశారు. ఆమూల పునహా నగరంలో అంబేద్కారుగా రవ్వడు అరిచిన అరుపు మొన్న నీ మదరాసు నగరంలో పచ్చయప్ప కళాశాల భవనంలో జరిగిన యువజనసభలో ప్రతిధ్వనించింది. మాజీ కాంగ్రెసు మంత్రి శ్రీ యస్. రామనాథన్‌గారు మదరాసు యువజన సమితి (యూత్ కౌన్సిల్) యొక్క నాలుగో మహాసభలో ఉపన్యసిస్తూ గాంధిజీ నాయకత్వాన్ని, కాంగ్రెసు విధానాన్ని, మాతృభాషా పాముఖ్యాన్ని, భాషాప్రయుక్త సిద్ధాంతాలను అన్నిటినీ తమ తీవ్ర ఖండనకు గురిచేశారు. సామాన్య పరిస్థితుల్లో శ్రీ రామనాథన్‌గారు పల్లడించిన ఈ అభిప్రాయాలను మీ మతగా పాటించే వారమే కాము. కాని శ్రీ రామనాథన్‌గారు మాజీ కాంగ్రెసు మంత్రులలో నొకరై వుండటం చేతనూ, నాటి సభలో శ్రీ రామనాథన్‌గారు ప్రత్యేకం యువజనుల నుద్దేశించి ప్రసంగించి వుండటంచేతనూ, వీరు ప్రకటించిన ఆక్షేపణలు ఎంతవరకు సమర్థనీయాలో, వీరు సూచించిన విధానాలు ఎంతవరకు ఆచరణ యోగ్యాలో విమర్శించకుండా విడిచిన పక్షంలో జాతీయోద్యమానికే గాక, ముఖ్యంగా లేత హృదయాలు గల తరుణ వయస్కుల మనస్తత్వానికి ముప్పు వాటిల్లక తప్పదు.

గాంధిజీ నాయకత్వానికి శ్రీ రామనాథన్‌గారికి గల ప్రధానమైన ఆక్షేపణ మతానికీ, రాజకీయాలకూ మహాత్ముడు ముడిబెట్టాడని. మతమూ రాజకీయమూ అనటంలో రామనాథన్‌గారు గాంధిగారు ప్రబోధించే మతసిద్ధాంతాన్ని సరిగా అర్థంచేసుకోలేదని మా అనుమానం. పేరుకు హిందువైనప్పటికిన్ని గాంధిగారి మతం సార్వజనీనమైన మత మతం. హిందూమతం గాదు, ఇస్లాం గాదు, క్రిస్తానం గాదు, సర్వమతసారమే గాంధిగారికి అనుష్ఠేయం. సార్వత్రికాలూ, నిత్యసత్యాలైన ధర్మసూత్రాలు మహాత్ములకు ప్రాణాధారాలు. వాటిని విడిచి వారొక్క క్షణం మనలేరు. వారి మనోవాక్కాయ కర్మలనుండి ఈ ధర్మసూత్రాలను మనం వేరుచేయలేము. సామాన్యమైన అర్థంలో మతాన్ని అవలంబించేవారు జీవితంనుంచీ, జీవితంలో వివిధశాఖలనుంచీ, మతాన్ని వేరుచెయ్యగలరు. కాని జీవితం యావత్తూ ధర్మసాధనగా చేసుకున్నవారికది సాధ్యంగాని, సంభవంగానీ కాదు. మహాత్ముడి మత సిద్ధాంతాలకూ, మతంపేరిట ప్రజా సామాన్యంలో వ్యాపించివుండే అంధ విశ్వాసాలకూ, ఆచార వ్యవహారాలకూ ఎక్కడా సంబంధం లేదు. అందుచేత నే గాంధిమహాత్ముడు 'సనాతన, సాంప్రదాయిక హిందువుల'చేత ప్రబలవిరోధిగా పరిగణింపబడుతున్నాడు. కాబట్టి సామాన్యుల పట్ల వర్తించే ఈ విభేదం ప్రవక్తల శ్రేణికి చెందిన గాంధిమహాత్ముడి విషయంలో వర్తించదు. పైపెచ్చు మతానికీ, జీవితంలో వివిధ వ్యాపారాలకూ సమన్వయం కుదిర్చి, తా ననుష్ఠించి చూపటమే మహాత్ముడీ తరానికి చేసిన మహోపకారంగా ప్రాక్పశ్చిమ దేశాల్లోని విజ్ఞులందరూ భావిస్తున్నారు.

కాంగ్రెసు గాంధి మహాత్ముడి విధానాన్ని అనుసరించడం వల్లనే పాకిస్థాన సిద్ధాంతం బయలుదేరిందనీ, గాంధిజీ నాయకత్వాన్ని ఆమోదించినందుకు అపరాధపు కానుకగా దేశం పాకిస్థాన సూత్రాన్ని అంగీకరించక తప్పదనీ శ్రీరామనాథన్‌గారు ప్రకటించిన భావాలు ఉపన్యాసకుని వివేచనా శక్తికి నిదర్శనాలు కాజాలవు. పాకిస్థానం యొక్క పుట్టుపూర్వోత్తరాలను గురించిన చర్చకు మేమిక్కడ పూనుకోటంలేదు. ఐతే, పాకిస్థాన సిద్ధాంతం పనికిరాదంటూ, దానినే అంగీకరించక తప్పదని అనటంలో శ్రీరామనాథన్‌గారు తమ విశ్వాసాలు ఎంత దుర్బలములో, ఎంతటి క్షణికాలో మాత్రం రుజువుచేసుకున్నారు.

ప్రపంచంలో ఏ విధమైన అంతర్జాతీయాలు లేక, సమస్త మానవకోటి ఏకకుటుంబంగా వ్యక్తవహరించాలని శ్రీ రామనాథన్‌గారు పెల్లడించిన ఆశయ మేమో హర్షణీయమే గాని ఇది ఎంతవరకు సాధ్యమో వాస్తవిక పరిజ్ఞాతలు యోచించవలసిన విషయం. 'యావత్ప్రపంచం ఏకకుటుంబం' అనే సూత్రానికి ప్రణమిల్లుతూ శ్రీ రామనాథన్‌గారు మాతృభాషాభిమానాన్ని కూడా నిరసించారు. తమ అమూల్యాభిప్రాయాలకు నిదర్శనంగా ఆంధ్రుల మాతృభాషాసక్తిని, స్వరాష్ట్రాశయాన్ని ఆక్షేపిస్తూ, ఈ వివాదం వల్లనే చెన్నరాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం అనుకున్నదాంట్లో పదోవంతైనా సాధించలేకపోయిందన్నారు. మాతృభాషాభిమానం దోషమని నిరూపించగల నాయకుడిన్నాళ్లకొక్కడు బయలుదేరినందుకు చెన్నరాష్ట్ర ప్రజలు తమ అదృష్టాన్ని కొనియాడవలసి వుంటుందేమో! ఆంధ్రుల స్వభాషాభిమానం గాని, భాషాప్రయుక్తమైన ఆంధ్రరాష్ట్రోద్యమం గానీ భారత జాత్యైక్యతకు విరుద్ధంగాదని ఈ నాటికైనా గ్రహించలేకపోతే, శ్రీ రామనాథన్‌గారి రాజకీయానుభవం యావత్తూ వృథా అని చెప్పక తప్పదు. భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణం కాంగ్రెసుచేతనూ, వివిధ రాజకీయ పక్షాలచేతనూ, సాధ్యమైన సూత్రంగా ఇదివరకే ఆమోదింపబడటంచేత శ్రీరామనాథన్‌గారివంటి వ్యక్తుల ఆక్షేపణలు ఈ సూత్రానికి హాని కలిగించలేవని మా నమ్మిక.

కడకొకమాట. కాంగ్రెసు విధానాలను గురించీ, గాంధి నాయకత్వాన్ని గురించి ఇంతటి తీవ్రమైన ఆక్షేపణలు పెల్లడించిన శ్రీ రామనాథన్‌గారు తాము కాంగ్రెసు మంత్రివర్గంలో వున్నంతవరకు వీటినే మూలదాచి వుంచారో చెప్పగలరా? లేక మంత్రిపదవికి స్వస్తి జెప్పిన పిమ్మటనే వీరి భావాలను పెంచి, పోషించి, పెద్దజేసుకున్నారా? శ్రీ రామనాథన్‌గారి రిప్పటికి పలుమారులు తమ రాజకీయాభిమానాలూ, పక్షాలూ మార్చినవారవటంచేత, నేటి అభిప్రాయాలు సైతం చిరకాలం నిలవవని ఆశిస్తున్నాము.

భారత అసెంబ్లీ

కార్యక్రమంలో మార్పు

ఆహారశాఖాసభ్యు లెవరు?

న్యూఢిల్లీ, ఆగస్టు 8:—

కేంద్రశాసనసభలో ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితి ఏర్పడింది. 12 వ తేదీని మించి ప్రభుత్వం సభను సాగింపదలచుకోనట్లు నిన్న సభలో సభానాయకుడు సర్ సుల్తాన్ అహ్మద్ గారు ప్రకటించారు.

ఆరవ తేదీతో ఇతర కార్యక్రమమంతా ముగించాలనీ మిగతా మూడురోజులు ఆహార పరిస్థితి రహస్యసమావేశం, అధికారేతర తీర్మానాల గూర్చి చర్చించాలనే సంకల్పంతో 12 వ తేదీ దాకా సభాకార్యక్రమం పొడుగించబడినది. శనివారంగూడా కూర్చొని ఇతరవిషయాల చర్చిద్దామని ఆహారస్థితి చర్చించాల్సిందేనని సర్ హెన్రీ రిచర్డ్‌సన్‌గారు ఆదుర్దా కనపరచారు. మిగిలిన రెండుబిల్లుల చర్చ ముగించటానికే వారమంతా గూడా సమావేశం పొడిగిస్తారని సభ్యులు అనుకుంటున్నారు. విశ్వవిద్యాలయాల్లో ప్రాతివిధ్య విషయమై ముస్లింలీగుతో ఒక అగ్రిమెంటుకు రావటానికి ఈలోపున కృషిజరుగుతుంది.

వైస్రాయి కార్యవర్గం

పరిస్థితులను గూర్చి ఆలోచించటానికి వైస్రాయి కార్యవర్గసభ ఇవాళ ఉదయం జరిగింది. సాయంత్రం గూడా జరుగుతుంది.

ఆహారశాఖసభ్యుని మార్పు

ఇంతవరకు అజీజుల్ హక్ గారి చేతుల్లో ఉన్న ఆహారశాఖ త్రివాస్తవగారివశం చేస్తారని పౌరరక్షణ సర్ ఫిరోజ్ ఖాన్‌గారికి అప్పగిస్తారని అనుకుంటున్నారు. ఆయుధోత్పత్తి డైరెక్టరుగా ఫుడ్ సెక్రటరీ జనరల్ ఫుడ్‌గారు సర్ గజ్జిరస్సెల్‌గారి స్థానానే సప్లయిశాఖలో తిరిగి చేరుతారు. ప్రస్తుతం పౌరరక్షణ కార్యదర్శిగ వుంటూన్న ఇబ్బట్సన్‌గారు ఫుడ్ సెక్రటరీగా అవుతారనుకుంటున్నారు.

సభా కార్యక్రమం

సర్. హెన్రీగారి సూచనకు ఇతర పార్టీనాయకులు అంగీకరించారుగాని ముస్లిం లీగు పార్టీవారు ఇవాళ సమావేశం జరపటానికి అంగీకరించలేదు. ఢిల్లీ విశ్వవిద్యాలయ బిల్లును ముస్లింలీగు పార్టీవారు లాల్చంద్ నవల్రాయ్, డా. పెనర్జీగార్ల సహాయంతో ప్రతిక్లాజును ఎదిరిస్తూ దీనిని కోరుతూ చర్చముగించి వపుడు అసమ్మతిని గూడా తెలుపుతూ బిల్లును ఆమోదం చేస్తున్నారు ముఖ్యమైన క్లాజు[illegible] అయినది. గాని కార్యవర్గము, పరిపాలనాధికారులకు సంబంధించిన షెడ్యూలుల [illegible]వర్తమున పట్టుబట్టుచున్నారు. ఒక విభాగపుల తత్వసిద్ధాంతం ప్రకారం ప్రాలనిధ్యం ఇవ్వ నిర్ణయించుకున్నపుడు, దానికి లొంగిపోయినపుడు లీగు అడిగేది ఇచ్చేస్తే పోతుందని సర్ కాజీ, జహంగీర్ గారన్నారు. ఒకక్లాజుకు అంగీకరించి, ఇంకొకక్లాజుపై తటస్థంగా ఉండి ప్రభుత్వంవారు లీగు కోర్కెను మన్నించినట్లే అయింది. సోమవారం సాయంత్రంతో చర్చ ముగిస్తామని లియాకత్ అలీగారు హామీ నివ్వలేదు. దీని అనంతరం యుద్ధప్రమాద భీమా బిల్లు సెలక్టుకమిటీవారు సిఫార్సుచేసింది ఒకటి ఉంది. ఈ రెంటివల్ల మరి రెండురోజులు చర్చ అవసరమయేట్లుంది. ఇప్పటికి వీటిని ఇంతటితో ఉపసంహరించుకొని యుద్ధప్రమాద భీమా బిల్లును ఆర్డినెన్సుగా ప్రకటించి ఢిల్లీ విశ్వవిద్యాలయ బిల్లులో లీగువారి కోర్కెలు ఇమిడ్చిరచ్చే సమావేశంలో సభవారి ఎదుట ఉంచుతారని సభ్యులు అనుకుంటున్నారు. ఇది ఇప్పుడు చట్టమైపోయిందనే తలంపుతో మూడేండ్ల కోర్సును విశ్వవిద్యాలయంవారు ప్రారంభించరు. వైస్రాయి కార్యవర్గంవారు ఇవన్నీ చర్చిస్తారు.

భారత అసెంబ్లీలో ఆహారసమస్యపై చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 9:—

నేటి దినము భారతఅసెంబ్లీలో ఆహార సమస్యపై చర్చ ప్రారంభింపబడెను. ప్రథమమున రాజప్రతినిధి కార్యవర్గములో ఆహారశాఖ సభ్యుడు సర్ అజిజుల్ హకుగారు మాట్లాడిరి

బొంబాయిలో 300 అరెస్టులు

కాంగ్రెసు జెండాపై నిషేధపు టుత్తరువు

బొంబాయి, ఆగస్టు 9:—

గాంధిమహాత్ముని అరెస్టు వార్షికదినం యీవాళ బొంబాయిలో జరిగింది. నగరంలో వుత్తరభాగంలోను గిర్గాములోను దుకాణదారులలో మిక్కిలి హెచ్చుమంది తమ దుకాణాలను మూసేశారు. చాలా విద్యాశాలలను కూడా వాటి అధికారులు మూసేశారు. సాయుధ పోలీసుదళంవారిని అక్కడక్కడ కాపలివుంచారు. ఈవాళ ప్రొద్దున్న పోలీసువారు మరి 41 మందిని అరెస్టుచేశారు.

6-వ తేదీమొదలు నేటివరకు బొంబాయిలో మొత్తం 809 మందిని అరెస్టుచేశారు.

ఊరేగింపులో పాల్గొనేందుకు బొంబాయి నుంచి రైలెయినులో పూనాకు వెళుతున్నవారిని 60 మందిని గత రెండురోజులలోను పోలీసువారు అరెస్టుచేశారు.

నిన్నను బొంబాయిలో ఉత్తరభాగంలో వకయింటిని పోలీసువారు సోదాచేశారు. ఆయింట్లో ప్రేలుడుపదార్థములను బాంబులను చేసేందుకు కావలసిన వస్తువులున్నవి దొరికాయి. ఆయింట్లో నలుగురిని అరెస్టుచేశారు.

అక్రమ కరపత్రాల నిమిత్తం అరెస్టు

అమృతలాల్ నేటుగారి కుమార్తె కుమారి కుసుమ, జెకానీగారి కుమార్తె కుమారి కాంతాబెనుగా రిద్దరున్నూ యీవాళ సెంట్రలుస్టేషనుకు వచ్చారు. వీరిదగ్గర కొన్ని అక్రమకరపత్రాలు వున్నందున పోలీసువారు వీరి నిద్దరిని అరెస్టుచేశారు.

మాజీమంత్రి కుమారుని అరెస్టు

అహమదాబాదు, ఆగస్టు 8:—

వెనుక బొంబాయిలో మంత్రిగావుండిన స్వర్గీయ సర్ రుస్తుంజకీలంగారి కుమారుడు పెర్సీజకీలంగారు వెనుక ఊరేగింపు జరిపినందుకు పెర్సీగారికి శిక్ష వేశారు. ఆశిక్ష పూర్తి అయినందున పెర్సీగారిని యిటీవల కడిలేశారు. ఈవాళ పోలీసువారు వీరిని మళ్లీ దే. ర. చట్టం 129 నిబంధనప్రకారం అరెస్టుచేశారు.

సిలహాటులో అరెస్టులు

సిలహాటు, ఆగస్టు 8:—

సిలహాటులో కాంగ్రెసు వర్కరులలో ప్రముఖులైన కుమారి చాదుశీలాదేవి, దుర్గేశచంద్రదేవు, అజితకుమారనాగు, గణేశచంద్రలోహరు, హీరామాంక సప్తగార్జున, మిన్న సిలహాటులో పోలీసువారు దే. ర. చట్టము క్రింద అరెస్టుచేశారు. వీరినందరిని కిశోరుండులో వుంచారు. కుమారి చాదుశీలాదేవి గారు సిలహాటులో హిందీ స్కూలులో టీచరుగా వున్నారు.

డక్కాలో అరెస్టులు

డక్కా, ఆగస్టు 9 —

ఈ నెల 5 వ తేదీన డక్కాలో పోలీసువారు తారకుచంద్ర బసకుగారిని క్రి. ప్రొ. లోడు 151 వ సెక్షనుకింద అరెస్టుచేశారు.

మొన్నటిరోజున డక్కాలో పోలీసువారు ఎనిమిది యిళ్లను సోదాచేశారు. ఎవరినీ అరెస్టుచేయలేదు.

మధ్యధరా సముద్రరంగంలోను రష్యారంగంలోను మిత్రమండలికి విజయం కలిగినందుకు విజయోత్సవం జరిపేందుకు రేపటినుంచి మూడురోజులు (9-10-11) డక్కాలో అన్నివిద్యాలయములను జగన్నాథ కాలేజీని విశ్వవిద్యాలయమును కూడా మూసేస్తారు.

తోటాలున్నందుకు అరెస్టులు

కాన్పూరు, ఆగస్టు 8:—

ఈవాళ పోలీసువారు కాన్పూరులో ముగ్గురిని పరీక్షచేశారు. వారి వద్ద 4-5 తూటాలు దొరికాయి. వారిని అరెస్టుచేశారు. ఇవి రాజకీయ సంబంధమైన కేసుకాదని పోలీసువారు చెప్పారు.

కాంగ్రెసు జెండాపై నిషేధము

పాట్నా, ఆగస్టు 8.—

బీహారులో యెక్కడను కూడా బహిరంగ స్థలాలలో కాంగ్రెసు జండాలను యెగురవేయగూడదు. ప్రస్తుత స్థితిలో యీ జండాలను బహిరంగ స్థలాలలో ఎగురవేస్తే శాంతి క్రమాలను సెలకొల్పడానికి ఆటంకము కలుగుతుంది అని బీహారు ప్రభుత్వం ఉత్తరువుచేశారు. దీనిని యీవాళ గెజెటు ఎక్స్ట్రార్డినరీలో ప్రకటించారు.

రాజకోటలో అరెస్టులు

రాజకోట, ఆగస్టు 9:—

గాంధిమహాత్ముడు మొదలైన కాంగ్రెసు నాయకులను 1942 ఆగస్టు 9 వ తేదీని అరెస్టుచేసినందున యీవాళ అరెస్టుల వార్షిక దినం నిమిత్తం రాజకోటలో ఊరేగింపులు మొదలైనవి జరుగుతాయన్న కారణంవల్ల సంస్థానం పోలీసువారు యీవాళ ముందుగానే రాజకోటలో నలుగురిని అరెస్టు చేశారు.

సూరత్‌లో హర్తాళం

సూరత్, ఆగస్టు 9:—

మహాత్మాగాంధి నిర్బంధ వార్షికోత్సవ సందర్భంలో సూరత్ నగరంలో హర్తాళం జరుగుతున్నది.

ఇటలీ నగరాలపై విమానదాడులు

మిలానునగరానికి గొప్పనష్టం

లండను, ఆగస్టు 8:—

రాజీనామయైన మార్షలు బడాగ్లియో శాలహరణ మొనర్చిన ఇటలీపై మిత్రవిమానాలు తీవ్రమగు దాడులను మరల ప్రారంభింపగలవని మిత్రరాజ్యాధికారులు ప్రకటించిన హెచ్చరిక ననుసరించి నిన్నటిదినం ఓటిషువిమానాలు ఇటలీ ప్రధాననగరాలైన మిలాను టూరిను జెనోవాలపై దాడులు సలిపినవి. మిలానునగరం రోంనగరం వెనక ఇటలీ నగరాలన్నిటిలోను పెద్దది. ట్యూరినులో పెద్ద ఉక్కుపరిశ్రమ కర్మాగారాలున్నవి. జెనోవాలేవునగరం ఇటలీ వ్యాపారస్థలాలలో మిగుల ముఖ్యమైనది. ఇటలీదేశపు పారిశ్రామిక ఉత్పత్తిలో మూడవభాగం ఈ మూడు నగరాలలోనే జరుగుతుందని చెప్పవచ్చును.

ఒక గంటకాలము బ్రిటను విమానాలు ఈ నగరాలపై దాడులు సలిపి బాంబులు వేసినవనియు సైనిక పారిశ్రామిక కేంద్రాలపై బాంబులుపడి మంటలు లేచినట్టం అధికముగ నుండెననియు ప్రకటింపబడినది.

ఇటలీ నగరాలలో విమానవిధ్వంసక శతఘ్నులు అత్యల్పముగ నున్నవనియు, మిత్రవిమానదాడులకు గురియగుచున్న నగరాలలో ఈ శతఘ్నులను అధికము చేయుటకై జర్మనివారు ఎట్టి ప్రయత్నము చేయలేదనియు ఈ విమానదాడులు సలిపి తిరిగి వచ్చిన వైమానికులు తెలుపుచున్నారు.

ఈ దాడులు జరిపిన విమానాలలో రెండింటి జాడలుమాత్రము తెలియుచున్నవి.

జపాను సైనికులు క్రమశిక్షణ పాటించుటలేదు

చైనా సేనికాధికారి ఆరోపణ

చుంకింగు, ఆగస్టు 8:—

జపానుసేనలలో క్రమశిక్షణ బొత్తిగ లేకున్నదనియు ఎట్టి కట్టుబిట్టములు లేక వారు ప్రవర్తించుచున్నారనియు ఒక చైనా సైనికాధికారి నేడు ప్రకటించెను. జపాన యుద్ధశాఖ సహాయమంత్రి జెనరలు తోజొటుమినాగ ఈ విషయమును అంగీకరించి ఇటీవల ఈక్రింది అభిప్రాయములను ప్రకటించినదనికూడ తెలియుచున్నది.

జపానుసైనికులు పై అధికారుల ఉత్తరువులను పాటించుటలేదు. తమ ధర్మములను నిర్వర్తింపక లంచములు తీసికొనుచు పోటీలు జరుపుచు స్త్రీల మానభంగ మొనర్చుచు ఖరీదుకి సమ్మెలు విధ్వంస మొనర్చుచు తదితర అవినీతి కరమగు కార్యములు గావించుచున్నారు. దీనివల్ల చాల అపాయకరమగు స్థితి ఉదయించినదనియు భవిష్యత్తు ఏ విధముగ నుండునోయని తాను భయపడుచున్నట్లు జెనరలు టుమినగగారు అభిప్రాయ పడిరి.

వైస్రాయి దక్షిణదేశ పర్యటన

చెన్నపురి, ఆగస్టు 9:—

వైస్రాయి లిన్లిత్గో ప్రభువు ప్రభ్వితో గూడా తమ నెలలో మద్రాసు, కొచ్చిన, ఇతరస్థలాలు పర్యటనం చేస్తారని తెలస్తోంది. ఇది ఆయన వీడ్కోలు సంచారం

నందిగామలో అరెస్టులు

బెజవాడ, ఆగస్టు 6:—

నందిగామ తాలూకాలో శ్రీ ఆనుముల రామగోవిందు శర్మగారిని కేవాల బుద్ధి రామయ్య శ్రేష్ఠిగార్లను అరెస్టుచేసి నందిగామ సబుజైలులోను కోటెలమూడి వెంకటేశ్వర్రావు మద్దాలి వెంకటేశ్వర్రావు కామినేని వెంకటప్పయ్య గోపరాజు రామచంద్రరావుగార్లను అరెస్టుచేసి నూజివీడు సబుజైలులో వుంచిరనియు వీరిని 129 ఎ. సెక్షనుక్రింద అరెస్టుచేసిరనియు తెలియుచున్నది.

బందరులో విద్యార్థి అరెస్టు

బందరు, ఆగస్టు 7:—ఈరోజు మధ్యాహ్నం బందరు రాబర్టుసన్‌పేట పోలీసువారు డిఫెన్సురూలు 38 క్రింద విద్యార్థులకు సమ్మెచేయమని ప్రబోధించు కరపత్రములు పంచిపెట్టుచుండగా భాస్కర్ల భాస్కరరావు అను విద్యార్థిని అరెస్టుచేసి బందరు సబుజైలునందు రిమాండుచేసిరి.

హోటెళ్లను మూయగూడదు

బెంగుళూరు, ఆగస్టు 8:—

రేపటినుంచి వారంరోజుల వరకున్న బెంగుళూరు నగరంలో హోటెళ్లయజమానులు భోజనం హోటెళ్లను కాఫీ హోటెళ్లనుకూడా మూయగూడదని జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువు చేశాడు.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 8:—

నేడు అందిన మొత్తములు

నాగూరు గ్రామంలోనూళ్లు యాళ్ల బండి పోలి పెట్టిగారి ద్వారా రు.	10-0-0
పుయ్యూరు హెచ్చనివారణ నిధి సహకారసంఘం కార్యదర్శి రు.	8-8-0
మల్లిపాం సుందరరాజుగారు వగంగల్లు రు.	5-0-0
బెంగుళూరులో మైసూరు సుగరు కంపెనీ ఉద్యోగులు సి. ఎస్. జగన్నాథుగారి ద్వారా రు.	6-2-0
కోరట్ల నాగరత్నంగారు గుంటూరు రు.	1-0-0
లోగడ వచ్చిన మొత్తం రు.	4,497-13-3
మొత్తం రు.	4,527-15-3

'హిందూస్థాన్ టైమ్సు'కు ఉత్తరువు

పోలీసు అధికారుల చర్య

న్యూఢిల్లీ, ఆగస్టు 9:—

'హిందూస్థాన్ టైమ్సు' 'హిందూస్థాన్' పత్రికా కార్యాలయాలకు నేటి వుదయం పోలీసువారు వేంచేశారు. ఢిల్లీ ఛీఫ్‌కమిషనరుగారు అనుమతి యిచ్చేటంతటివరకూ ఆగస్టు 9 వ తేదీ వెలువడే పత్రికలేవీ కార్యాలయంవదలి బయటపోరాదని ఢిల్లీ ఛీఫ్‌కమిషనరుగారి పుత్రరువును పోలీసు వుద్యోగస్థులు సదరు పత్రికానిర్వాహకులపై జారీచేశారు. ఈ రెండుపత్రికల తాలూకు కొన్ని ప్రతులను పోలీసువారు తమ వెంటకొనిపోయి, సుమారు అర్ధగంట అయింతర్వాత పత్రికలు వెలువడవచ్చునని ఉత్తరువుతో తిరిగి పంపించారు.

చేనేతగుడ్డలు

కంట్రోలు ఆర్డరు 13, 14, నిబంధనలువర్తించవు

బొంబాయి, ఆగస్టు 8:—

భారత ప్రభుత్వ అంగీకారముతో టెక్సటైల్ కమిషనరు ఈక్రింది ప్రకటన గావిస్తున్నారు:—

రాట్నాలపై వడకబడ్డ నూలు వల్లా, చేనేత వస్త్రాలపై తయారుగాబడిన బట్టలకు "టెక్సుమార్కు" ప్రస్తుతం మళ్లీ చెప్పేదాకా ఉండనక్కరలేదు. వీటికి యూరన్ కంట్రోలు ఆర్డరు 13, 14 నిబంధనలు వర్తించవు.

బొంబాయి కార్పొరేషన్ హిందువుల ఆదుర్దా

సాంఘికనియోజకములను వ్రతిఘటింపుటకు కమిటీ

బొంబాయి, ఆగస్టు 8:—

బొంబాయి కార్పొరేషను ఎన్నికలలో ముస్లిముసభ్యులను ముస్లిములే ఎన్నుకొనవలెనని బొంబాయి రాష్ట్ర ముస్లింలీగు తీర్మానించెను. 12 వ తేది కార్పొరేషను సభలో ఇట్టితీర్మానమును ముస్లింలీగు పార్టీ చర్చకు లేగలిదు. ఇట్టి తీర్మానము అమలు రాకుండ ప్రతిఘటించు నిమిత్తం కార్పొరేషను హిందూసభ్యులు హిందూమహాసభ ప్రముఖులు సమావేశమై నారాయణలాల్ బన్సీలాల్‌గారి అధ్యక్షతను ఒకకమిటీని ఏర్పాటుచేసిరి.

హిందూ ధర్మాదాయముల బోర్డు కమిషనరు

మదరాసు ఆగస్టు 9:—

శ్రీ భావరాజు వెంకట కృష్ణారావుగారు, ఎం. ఎ. బి. ఎల్. రాజమండ్రి అడ్వకేటు హిందూ ధర్మాదాయముల బోర్డు కమిషనరుగ పి. కామేశ్వరరావుగారిస్థానే ఆగస్టు 10 వ తేదీనుండి నియమింపబడిరి. రూ 400-50-600 స్కేలులో రూ 550/- జీతమ పైన 18 నెలల వరకు ప్రొబేషనుపై నియమింపబడిరి.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

శయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస

రాయలసీమ నిధి వివరాలు

తూర్పుగోదావరి జిల్లా

తునిలో వసూళ్లు

తు॥ గో॥ జిల్లా వసూళ్ల గూర్చి శ్రీ నరసింహేశ్వర సత్యనారాయణగారు (తొమిధి కోశాధికారి గారు) ఈ క్రింది వివరాలు తెలుపుచున్నారు:—

పౌరులవిరాళాలు	804-8-0
పంచాయితీబోర్డు అధ్యక్షునిద్వారా	151-8-0
చిల్లరవసూళ్లు	56-0-0
తుని రాజాసాహెబుగారు	500-0-0
	1512-8-0

పిఠాపురం

చిల్లరవసూళ్లు	60-8-8
పౌరులు	232-0-0
	292-8-8

చామర్లకోట

పౌరులు	32-0-6

కాకినాడ

బచ్చుసుబ్బారావు బొల్లాప్రగడ రామమూర్తి పైడా చినవెంకట రామన్న బ్రదర్సు లక్కరాజు సుబ్బారావుగారు ఒక్కొక్కరు 116 రూ॥లు	484-0-0
ఉప్పులూరి భీమశంకరశాస్త్రిగారు	200-0-0
దివానుబహదరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి, పైడా శ్రీరామకృష్ణయ్యదంటు సూర్యారావు, చోడే అప్పారావు, పాలెపు వెంకటరమణ, మాత్రా వెంకటేశ్వర్లు, నుడిమెట్ల రామచంద్రమూర్తి సన్సు, లేపాక సత్యనారాయణ, పిఠాపురం మహారాజా కాలేజీ విద్యార్థులు ఒక్కొక్కరు 100 రూ॥లు	900
తమ్మన కృష్ణమూర్తి, బచ్చు వెంకటాచలం గార్లు చెరి 101 లు,	రూ 202
రెడ్డి వెంకటరావు బ్రదర్సు	రూ 75
పసలపూడి సత్యంగారు	రూ 58
పోలీ జమాను నూరుమహమదు కంపెనీ. కోనూరి సోమన్న మెడిసెట్టి వెంకటరావు, పంకా వేంకటరాజు, సమయమంత్రి రామయ్య, బచ్చు పాపారావు, వారణాసి వీరాజుగార్లు చెరి రు 50 లు.	350
బచ్చు వేంకటరాజు, మండ రాజయ్య, శ్రీమతి వేనుగంటి పాపాయమ్మగార్లు చెరి రు 40 లు—	రూ 120
తాళ్లపాటి వేంకటరాయుడు, వల్లూరి వెంకటరావుగార్లు చెరు రు 25లు	రూ 50
గ్రామల చిట్టయ్యగారు	రూ 20
కుమూరి వేంకటరావు, డాక్టరు దురు నేటి పలపతిరావు, సారికెడుల్లి వేంకటరత్నంగార్లు చెరి రు 10 లు	రూ 30
పుష్కర మొత్తాలు	రూ 28
	2447-0-0

రాజమహేంద్రవరం

ఆంధ్ర పేపరుమిల్లు మేనేజరు, జమీందారు ఎస్. వి. ఏ. ఆచార్యగార్లు చెరి రూపాయిలు	రూ 1000
పౌరులు	1133-0-0
చిల్లర వసూళ్లు	161-10-6
రామచంద్రపురం రాజాగారు	200-0-0
ద్వి భాష్యం వేంకటేశ్వర్లు, నరసింహదేవర సత్యనారాయణ, జి నాగాడి గ్రామస్తులు, సీతారామ రైసుమిల్లువారు ఆలమూరు గ్రామస్తులు, తాళ్లేశ్వరం గ్రామస్తులు. చెరి 116 లు	696-0-0
వి. వేంకటేశ్వర్లు, వాడేవు జమీందారు, కృత్తివెంటి పేరాజుగార్లు చెరి రూపాయలు	300-0-0
చింతలూరి గ్రామస్తులు, ఆలమూరు సహకారసంఘం వుద్యోగులు చెరి రూపాయలు	116-0-0
సంకా రాజుగారు	50-0-0
పెనికేరు ఉన్మాద వైద్యశాల మేనేజరు	25-0-0
తాడేశ్వరం చోడా బ్రదర్సు	30-0-0
మండపేట వాస్తవులు	10-0-0
మొత్తం.	3721-10-6

నిడదవోలు

తుమ్మలపల్లి శోలయ్యగారు 116, పౌరులు 75, రైలువే ప్లాటుఫారంమీద అమ్మేవారు 20, చిల్లరవసూళ్లు 20, హైస్కూలు విద్యార్థులు 16	247

వెనుకొండ

జవ్వాది లక్ష్మయ్యగారు	50

పాలకొల్లు

బియ్యంధాన్యంసంఘంవారు	106
1. బట్టలవర్తకులు, నూలువర్తకులు	58
ఇతరవర్తకులు యితరక్లబ్బులు చెరి రు 50	
చిల్లర వసూళ్లు రు	18-10-6
సయ్యపరాజు గోపాలకృష్ణరాజుగారు	10
పెనుమర్తి సత్యనారాయణ రాజుగారు చేకూరి అచ్యుతి రామయ్యగారు కలిసి మొత్తం	359-10-6

భార్యను పంపని మామకు కత్తిపోటు

అల్లునకు ద్వీపాంతరవాసశిక్ష

(మా విశేషకులవద్దనుండి)

చిత్తూరు, ఆగస్టు 6:—

చిత్తూరుతాలూకా చౌటుపల్లి వాస్తవ్యుడైన నటేశంశెట్టి అనువాడు పలమనేరి తాలూకా నేలపల్లి గ్రామములో నుండు తన మామగారి రింటికి వెళ్లి తన భార్యను వెంటపంపమని నిర్బంధించెను. మామగారు అట్లు తొందరగా పిల్లను పంపుటకు వీలులేదని యాక్షేపించెను. అందుపై అల్లుడు నటేశంశెట్టి కోపముతో మామగారిని కత్తితో కొట్టినందున అతడు మరణించెను.

పోలీసువారు ఇతనిపై హత్య నేరము మోపి కేసు పెట్టిరి. చిత్తూరు సెషన్సుజడ్జి, న్యూసామ్, ఐ. సి. యస్. గారు విచారణ సలిపి నేరస్థుడని నిర్ణయించి ఆతనికి నిన్నటిదినము ద్వీపాంతర వాసశిక్ష విధించిరి.

శ్రీ॥శ్రీ॥ భిన్నవరపు ధర్మప్రసాదరావుగారు

మచిలీపట్నం, ఆగస్టు 6:

మచిలీపట్నంలో విఖ్యాత న్యాయవాదులలో ఒకరైన భిన్నవరపు ధర్మప్రసాదరావుగారు నిన్న బందరులో చనిపోయారు. వీరు మిక్కిలి అధికమైన పలుకుబడికలవారు. సాంఘికవిషయములలోను బ్రహ్మసమాజమును గురించిన్నీ చాలా శ్రద్ధగా పనిచేశారు.

నరసాపురం

పంచాయతీబోర్డు, మొగలతుర్రు రాజాగారు, చెరి రు 116 లు, పౌరులు 185, వైనారాయణమూర్తిగారు 106, హైస్కూలు విద్యార్థులు 54, వై. సీతారామయ్య, సాంబమూర్తిగార్లు 61, చిల్లర వసూళ్లు 48-2-5, గ్రంథి వేంకటరెడ్డి నాయుడుగారు 25, వకరు మొత్తం.	641-2-5

భీమవరం

భీమవరంతాలూకాప్రజలు 500, లాండ మార్టిగేజిబాంకివుద్యోగులు 60-5-6, గొల్లల గోడేరు, రైల్వేకాలనీల గ్రామస్తులు, ఎలిమెంటరీ పాఠశాలలవారు కలిసి 58, హైస్కూలు ఉపాధ్యాయులు 58, పసుదవల్లి గ్రామస్తులు 35, వి. సూరపరాజుగారు 30, బల్లిపాడుగ్రామస్తులు, వి. పెదవెంకట్రాజు వి. వెంకటరాజుగార్లు చెరి రు 20 లు. కె వెంకటరావు, జి. సూర్యనారాయణరాజుగార్లు కృంగర్భుం గ్రామస్తులు చెరి 15, విస్సాకోడేరుగ్రామస్తులు పి. సాగరంగారు చెరి రు.10.లు, ముస్తుపు చెరి 5 రూపాయలు. మొత్తం	895-5-6

ఉండి

పౌరులు	రు. 222-1-8
విద్యార్థులు	25-0-0
మొత్తం	రు. 247-1-8
పానుదుర్వగ్రామస్తులు	63-0-0

గణపవరం

పౌరులు 232, మాధవస్వామి రైసుమిల్లువారు 116, వెంకటేశ్వర సత్యనారాయణ రైసుమిల్లు రామచంద్రరైసుమిల్లు పెరుమాళ్ల వెంకటరావుగార్లు చెరి 58, మొత్తం.	రు. 522-0-0
పిప్పర	348 0-0
అర్థవరం	116-0-0
ఉండువరం	36-0-0
చివకాకినాడ	20-0-0
పెంటపాడు పసల సూర్యనందరావు పసల అచ్చయ్యగార్లు	116-0-0

తాడేపల్లిగూడెం

మిల్లులవారి సంఘం	1116-0-0
చిల్లరవసూళ్లు	156-11-9
పెనుమర్తి వెంకటపతిరాజు, వై. వెంకటసుబ్బారావు వై. సత్యనారాయణగార్లు చెరి 116, వైద్యసంఘం	
మల్లారెడ్డి రంగాచారిగార్లు చెరి	100-0-0
ఉంగుటూరి సూర్యరాజుగారు	76-12-8
పెంటపాడు మిల్లులు	40-0-0
చెలమచెర్ల నరసింహమూర్తిగారు	35-0-0
జి. చినవెంకటరాయుడు	
వెలగల ధనిరెడ్డిగార్లు చెరి	20-0-0
స్త్రీలసంఘం	17-8-0
వి. రంగయ్యగారు 8, మొత్తం	2008-0-0

ఏలూరు

శ్రీ మోతే గంగరాజుగారిద్వారా	
పౌరులు.	1240-0-0
కరువుసంఘం.	511-1-8
జిల్లాబోర్డు	216-0-0
పూళ్ల పౌరులు.	125-0-0
జిల్లాబోర్డు ఉద్యోగులు.	116-0-0
మ్యునిసిపలు కౌన్సిలు అధ్యక్షుడు పట్టులు	150-0 0
శ్రీమతి చుండూరి రత్నమ్మగారి ద్వారా స్త్రీల సంఘంవారు.	139-0-0
చిల్లరవసూళ్లు.	82-4-6
నుమ్మలపల్లి మంగరాజుగారు.	25-0-0
ఉంగరాల అమ్మకం	60-0-0
మొత్తం.	2659-5-9

కడపలో బియ్యం రేషనింగు అమలు

ప్రమాణం చాలదనుఆందోళన

కడప, ఆగస్టు 6:—

గతసోమవారమునుండియు ఈ పట్టణములో బియ్యము రేషనింగు ప్రారంభమైనది. ప్రతి ఒక్కొక్క కుటుంబమునకును ఒక రేషనింగుకార్డు ఇవ్వబడినది. ప్రతిదినము కాని లేక వారమునకు ఒకసారికాని కుటుంబ ఖర్చునకై నియమింపబడిన బియ్యము పరిమితి కొనవచ్చును. 15 సం॥ లోపుగల వారికి చెన్నపురి పడికొలతలో 1/8 భాగమున్న 15 సం॥ వయస్సుమించినవారికి ¼ పడియున్న బియ్యము పరిమాణముగా నియమింపబడియున్నది. ఈ పట్టణమును మునిసిపల్ ఆవరణములో యుండు కుటుంబములకు బియ్యము సప్లయి చేయుటకై కో-ఆపరేటివు సెంట్రలుస్టోర్సు వారిచే 8 బియ్యము అంగళ్లును, ప్రయివేటు వర్తకులచే 4 అంగళ్లును పెట్టబడియున్నవి. ఈ పట్టణమునకు పరిసర గ్రామములలో రైల్వేకు లోపుగా యుండువారికై ప్రయివేటు వర్తకులచే 4 బియ్యము దుకాణములు పెట్టబడియున్నవి. కాని పెద్దవారికి ¼ పడి బియ్యము ఒక దినమునకు చాలదని ఈ పట్టణములో చాలా ఆందోళనగా యున్నది.

సహకారసంస్థల ప్రతినిధుల సమావేశం

ఈ జిల్లాలోయుండు సహకార బ్యాంకుల యొక్కయు కో-ఆపరేటివు స్టోర్సు యొక్కయు ప్రతినిధుల సమావేశము కో-ఆపరేటివ్ సెంట్రలుబ్యాంకు భవనములో కడప కో-ఆపరేటివ్ సెంట్రలుస్టోర్సు అధ్యక్షులైన రా॥ సా॥ పి. నారాయణరెడ్డి గారి అధ్యక్షతక్రింద ఒకసభ కూడెను. ప్రాథమిక స్టోర్సులకు కేంద్రస్టోర్సునుండి సరుకుల కనుగుణంత ముట్టుటలేదని పలువురుసభ్యులు దెలిపిరి. కో-ఆపరేటివు ఆడిటనల్ జాయింట్ రిజిస్ట్రారుగారైన రావుసాహెబు కె. సుబ్రహ్మణ్య నాయుడుగారు ప్రయివేటు సొసైటీలు వానిమూలధనము కనీసము రు 2000 కైనా హెచ్చుచేయవలెననియు, కేంద్ర కో-ఆపరేటివుస్టోర్సు సుమారు పదిలక్షల వ్యాపారము సలుపుటకై దాని షేరుక్యాపిటలు రు 2 లక్షలవరకు చేయవలెననియు, అందుకై ధనవంతులెల్లరను సెంట్రలుస్టోర్సులో షేర్లు కొనుటకై ప్రోత్సహింపవలెనని పలవయిచ్చిరి.

జిల్లాలో యుండు ప్రాథమిక స్టోర్లకు బియ్యము దిగుమతిచేయుటకై కేంద్ర కో-ఆపరేటివు స్టోర్సు కు 300 టన్నుల బియ్యము ఎక్కువగా సప్లయి చేయవలెనని జిల్లా కలెక్టరుగారిని కోరుచూ ఒక తీర్మానమును; చక్కెరను విక్రయించు ధర నియమించుటలో ఆలస్యము చేయకూడదనియు; ప్రైమరీస్టోర్సులకే చక్కెర, కిరసనాయిల్ విక్రయించుటకు అనుకూలము కలిగింపవలెననియు, చేతితో నేసిన స్టాండర్డు వస్త్రములను సెంట్రలుస్టోర్సు విక్రయింపవలెననియు మొదలగు తీర్మానములు పై సభలో ఆమోదింపబడెను.

హిందూపురములో ధాన్యానికి సోదాలు

హిందూపురము, ఆగస్టు 6:—

ఈ తాలూకాలోని పలుగ్రామాలలో హిందూపురము తహశీలుదారును, తదితర అధికారులును పర్యటనము చేసి, ఆయా గ్రామాలలో గల పెద్ద రైతుఇండ్లను ధాన్యానికి సోదాలుచేసినట్లు తెలుస్తున్నది. అనేకమంది రైతుల కుటుంబాలలో గల ధాన్యాలు కొట్లకు సీళ్లు వేసినట్లును, ఈ రైతులు అధికార్ల అనుమతిలేనిది వాటిని ఉపయోగించరాదనియు, విక్రయించరాదనియు ఉత్తరువు చేసినట్లును తెలుస్తున్నది.

ఇదిగాక ప్రస్తుతము ఈ తాలూకాలో కొంతవరకు రాగిపైరు పండినది: రైతుల అధికార్ల అనుమతిలేనిది ఆ పంటలు కోయరాదని ఉత్తర్వులాసగినట్లును తెలుస్తున్నది

దేశారిష్ట మహాయజ్ఞము

ఈనెల 8 వ తేది ఆదివారము హిందూపురమున శ్రీ అవ్వారి హనుమయ్యగారి అధ్వర్యమున ప్రస్తుతము దేశమున కలిగిన అరిష్టాన్ని తొలగించను "దేశారిష్ట మహాయజ్ఞము" జరుపబడుచున్నది. అన్ని దేవాలయాలు, మసీదులు, చర్చిలు మొదలయినవాటిలో భగవంతుని ప్రార్థనలు జరుగెను. బీదలకు అన్నదానము సహా జరుపబడెను.

హొసపేటలో బియ్యానికి గిరాకి

హోసపేట, ఆగస్టు 6:—

గత నాలుగు రోజులనుండి ఇచ్చట బియ్యము దొరకుటలేదు. ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. స్థానిక కో ఆపరేటివ్ స్టోర్సువారికి రావలసియుండు బియ్యము ఇంతవరకును రాలేదు.

గత మాసము రోజులుగా యిచ్చట చినకపడలేదు. చేతికిచ్చియుండు పైరులకు యిప్పుడు ఒకమంచి వర్షము అత్యవసరమని రైతులు తహతహ పడుచున్నారు.

బొంబాయి ప్రాంతమునుండి ఇచ్చటికి వచ్చియుండు గోధుమపిండి పీపా 0-10-0 వంతున విక్రయించుచున్నారు.

స్టాకు విక్రయ కాలపరిమితి

పొడిగింపవలెనని బందరు చేనేత వారిశ్రామికుల కోరిక

బందరు, ఆగస్టు 5:—

బందరు డివిజన్ చేనేతబట్టల వర్తకులు నిన్నటిరోజున పెడన గ్రామములో గొప్ప బహిరంగసభచేసిరి. శ్రీ భట్టజ్ఞాన కోటయ్యగారు అధ్యక్షత వహించిరి.

అధ్యక్షులును, ఇతరులును చేనేత పారిశ్రామికుల దుస్థితినిగూర్చి ఉపన్యసించిరి.

తీర్మానములు

మహాసభవారు ఈ దినపు తీర్మానములు ఆమోదించిరి. 1. నూలుధరలను వెంటనే కంట్రోలుచేయాలి. 2. ఒక నిర్ణీతకాలంలో బట్టలస్టాకునంతను అమ్మివేయాలని నూలు, బట్టలకంట్రోలు ఉత్తర్వులోని 14 (1) రూలును ప్రభుత్వము పునఃపరిశీలనచేసి కాలపరిమితిని 3 మాసములనుండి 6 మాసములకు పొడిగించి, ఈ కాలపరిమితిని చేనేతకుడ్డుకు, ఖాదీకి వర్తింపకుండ చేయాలి. 3. నూలు, బట్టలకంట్రోలు ఆర్డరులోని 22-వ రూలుప్రకారం లైసెన్సరద్దు శిక్ష చాలా కఠినముగా వున్నదిగాన ఆశిక్షను తగ్గించాలి 4. పెస్సపైల్ కంట్రోలుబోర్డులో చేనేత వస్త్రముల టోకు, చిల్లరవర్తకుల ప్రతినిధులనుకూడ నుంచుటకు ఏర్పాటుచేయాలనియు, 5. నిల్వయున్న సరకుల విడుదలకును, రవాణాకును తగుసౌకర్యముల నిప్పించవలెననియు ఈసభవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

రైలుకావలా కాయుచున్నవాని మరణం

నిడుబ్రోలు, ఆగస్టు 7:—

నిడుబ్రోలు మోరుకూరుమధ్య రయిల్వేలైను కాపలాకాయుచున్న అరమండ గ్రామ మోతాదగు దాసరి తెలగ వీరాస్వామి 5-వ తేది రాత్రి పాముకరచి చనిపోయినాడు. శవము వారి బంధువులకు యివ్వబడి దహనము చేయబడెను.

సవరణ

2-8-43 వ తేదీ యందున ప్రకటింపబడియుండు హొసపేట వార్తలయందు ఒక్క హోసపేట అంగడియే సెలకు 12 నూర్ల రూపాయలనుండి 34 నూర్ల రూపాయల వరకును, అని చదువుకొనవలయును.

నిడుబ్రోలునుండి ధాన్యం ఎగుమతి

నిడుబ్రోలు, ఆగస్టు 7:—

యిచ్చటనుండి [illegible] సుమారు 500 మణుల బియ్యం ఎగుమతి [illegible] బడెను. గ్రయిండు కర్పెటింగు ఆఫీసరు [illegible] ప్యాక్టరీలవారికి ధాన్యం సప్లయిచేసి [illegible] తయారుచేయుటకు వలయు ఏర్పాటుచేసినారు.

ధాన్యం బి॥ 1-కి రు 9-14-0 లు ధర వేసినట్లును రైతులు ఈ ధర చాలా తక్కువని అని ఆందోళన పడుచున్నారు.

చిత్తూరులో మిల్లు స్టాండర్డు బట్టలు

చిత్తూరు, ఆగస్టు 6:—

మదరాస్ బకింగాం మిల్లులో తయారుకాబడిన స్టాండర్డు గుడ్డలు (మర్టు గుడ్డ నూత్రము) చిత్తూరుకు సప్లయికాబడి బజారులో అమ్మకమునకు సిద్ధముగానున్నవి. అమ్మకపు పన్నుగాక గజమునకు ధర 0-6-7 ధర నిర్ణయించబడియున్నది.

ధర్మవరంలో రాగివైరు

ధర్మవరం, ఆగస్టు 6:—

ఇటీవల పెట్టబడిన రాగిపైరు నీరులేక యెండిపోవుచుండుటచే రైతులు దూరముండి బిందెలు కుండలలో నీరు తెచ్చియు ఇందుకై కూలివారల నేర్పాటుచేసియు సాధ్యమైనంతవఱకు పైరు తడుపుచున్నారు కాని ఇట్లు పోసినీటిచే ఆవిరి యగుటకు పైరులు వాడిపోవుచున్నవి.

నిడుబ్రోలులో కిరసనాయిలుకు కరవు

నిడుబ్రోలు ఆగస్టు 7:—

పొన్నూరు నిడుబ్రోలులలో 1 వ తేదీ నుంచి కిరసనాయిలు సప్లయిలేదు. యిందువల్ల ప్రజలు చాలా యిబ్బంది పడుచున్నారు. యిందును గురించి విచారించగా శేవరింగు అమలులో పెట్టుటకు సప్లయి ఆపివట్లు చెప్పినారు.

నీటికై ఇబ్బంది

నర్సాపురం, ఆగస్టు 6:—

నర్సాపురం కాల్వక్రిందవున్న మొగలతుర్రు, లింగనబోయినచర్ల, శేరపాలెం తదితర పరిసర గ్రామాలలో యింకా సుమారు 700 ఎకరములకు వూడ్పులు అవలేదు.

పంటలు అధికముగా పండించండి అని గవర్నమెంటు ప్రచారం చేసే రోజుల్లో సోదాపరిలో నీరు పుష్కలంగా వుండియు మొగలతుర్రు లాకులపైన 3 అడుగుల నీరు కంటె లేదనియు, వ్యవసాయం పూర్తి అయ్యేవరకు కనీసం 6 అడుగుల నీరువుండేలాగున చూడవలసినదనియు రైతులు సబ్ డివిజనల్ ఆఫీసరు ఎగ్జిక్యూటివు యింజనీయరు గార్లకు మహజర్లు పెట్టుకుంటున్నారు.

for QUALITY COFFEE
Consult:-Planters Coffee Propaganda, Guntur and Branches.

లోటస్

చిరకాలపు గనోరియాను గూడ రూపుమాపుటలో అద్వితీయమైనది

ఇండియాలో ఆంతటను సుప్రసిద్ధమైద్యులచే వాడబడి, యోగ్యతాపత్రములు బడసినది. ఆహారనిర్బంధన లేమియు లేవు. వెల ఒక్క బుడ్డి రు. 5 పోస్టేజి వేరు. 5 (2-79)

PADAM CHEMICAL WORKS,
44, Gandhi Square, Lahore.



ఇతర ఔషధములకు లొంగని తీవ్రమగు నా లివర్ జబ్బును పోగొట్టి, నన్ను కాపాడినది.

అన్ని చోట్ల అమ్మబడును.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు, మద్రాసు.
వర్క్ ఆఫీసు: కుంబకోణం.
బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెంగుళూరు, తిరుచినాపల్లి, లక్నో, విజయనగరం.

శ్వాసకాసము

రికాల్విన్ శ్వాస కాసమునకు అమోఘమయిన మందు. ఇది ఆధునిక ఔషధములను, వ్యాధినివారకములని అనుభవరీత్యా నిరూపణ అయిన దేశీయ ఓషధులనుచేర్చి తయారుచేసినది. ఇదిశ్లేష్మమును పలచబరచి బయలు వెడలించును. కందరముల బాధను నివారించును. రోగప్రతిఘటనశక్తిని ప్రకోపింపచేయును. (ప్రాణాముచేర్చిగాని, చేర్చకగాని సరపరాచేయబడును.)

రికాల్విన్

స్టాండర్డ్ ఫార్మసూటికల్ వర్క్స్ లిమిటెడ్
కడలి తూ

S. P. K.—11 TG.

స్టాండర్డుఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో,
114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

మాకు జయము మీకు నయము

దాదాపు ఏడాదిగ యోచించుచుంటిమి "స్వామీస్ సీతమలామా" మీకు అందుబాటులో చేకుండ జేయవలసి వచ్చునేమో యని ?!—

కేవలం ఫలితముగ ఇప్పుడు సుప్రసిద్ధ "సీతమలామాను" పేపకర డబ్బీలలో నింపి సరఫరా చేయుచుంటిమి. ఇందువలన "సీతమలామా" యొక్క గుణము ద్విగుణీకృతమై దివ్యమైన ఫలితము లాసంగుచున్నది. క్రిమిసంహారక శక్తికల్గిన జేవ యొక్క శక్తులు "సీతమలామా" యొక్క శక్తులతో మిళితమైన హేతువుచేత అట్టి సదవకాశము కల్గినది. కనుకనే మాకు జయము, మీకు నయము, తథ్యము:—

"స్వామీస్ సీతమలామా"

కాల్పులు, నరకలు, నొప్పులు, చర్మవ్యాధులకు సంజీవి
ఆసేతు హిమాచల పర్యంతమూ వాడబడుచున్నది.

అశ్విన్ కుమార్ ఫార్మసీ - నర్సాపురం.

టాటావారు ఇప్పుడు మూలరసాయనికములను తయారుచేయుచున్నారు

వివిధపరిశ్రమలకు.

బట్టలు | గ్లాసు | సబ్బు | కాగితము | లోహశోధన | ఔషధములు | నీటిశుభ్రత

ఈరోజున రసాయన శాస్త్రము మానవజాతికి వేయి విధాల ఎలాతోడ్పడుతున్నదో వివరించి చెప్పటం దుస్సాధ్యం. మనంధరించే వస్త్రముల దగ్గిర్నించి మనం పెంచి భుజించే ఆహారపదార్థములవరకు, మనం నివసించే గృహములు, మనవసాలకు అందాన్నిచ్చే పూలమొక్కలు, వీటినీ ఇంకా అనేకమైనవాటి అభివృద్ధికి రసాయనశాస్త్రము సహాయపడుచున్నది.

పై పటములో రసాయనికముల ప్రయోజనమున్న కొన్నిముఖ్య పరిశ్రమలు పేర్కొనబడినవి. ఇప్పటివరకు ఈ మూలరసాయనికముల సరఫరాలకు మన దేశము విదేశములమీదనే ఆధారపడినది.

మనదేశంలో మూలపరిశ్రమల నారంభించాలన్న వుద్దేశాన్ని అనుసరించి టాటావారు ఇప్పుడు మూల రసాయనికములు తయారుచేయటానికి నవీనపద్ధతుల ప్రకారము విశాలమైన రసాయనిక కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.

దేశీయ పరిశ్రమలు, వ్యవసాయము తమకు అవసరమైన ముఖ్యరసాయనికముల కొరకు ఇక ఇతరదేశములమీదఆధారపడియుండనవసరము లేదు. టాటావారి వుద్యమముముఖ్య రసాయనికముల దిగుమతులను తగ్గించి దేశీయ పరిశ్రమలకు, ఇతర అవసరములకు విరివిగాసరఫరా నిశ్చయముగా చేయగలదు.

టాటా కెమికల్స్ బాగా తర్ఫీదు పొందిన నిపుణులను నిర్వహిస్తున్నది. వారిపని ఈరసాయనికములను పరిశ్రమాభివృద్ధికి తోడ్పడు పద్ధతులను అభ్యసించుటయే.

ఆర్డర్లకు, వివరములకు ఈ చిరునామాకు వ్రాయుడు: టాటా కెమికల్స్ లిమిటెడ్., బాంబేహౌస్, బ్రూస్ స్ట్రీట్, బొంబాయి.

టాటా కెమికల్స్

దేశీయ పరిశ్రమలకు తోడ్పడుచున్నవి.

సెల్లింగు యేజంట్లు:—సోడాయాష్, కాస్టిక్ సోడా, సోడా బైకార్బొనేట్, లిక్విడ్ క్లోరైన్, జింక్ క్లోరైడ్, క్లీనింగు పౌడరుకు: టాటా ఆయిలు మిల్సు కంపెనీ, లిమిటెడ్, (సేల్సు డిపార్టుమెంటు) బాంబేహౌస్, బ్రూస్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

సెల్లింగు యేజంట్లు:—మెగ్నీషియం క్లోరైడ్, ఎప్సం సాల్టుకు: వయనీర్ మెగ్నీషియా వర్క్సు లిమిటెడ్, వార్టర్డు బ్యాంకు బిల్డింగు, యస్ ప్లానేడ్ రోడు, ఫోర్టు, బొంబాయి.

టాటా కెమికల్స్ లిమిటెడ్ వారిచేత ప్రకటింపబడినది.

No. T. C. 3 A.

మననాయకులు చేసిన పొరపాట్లు

యువకులు గుణపాఠం నేర్చుకోవలెను

యువజనసంఘంలో రామనాథనుగారి ప్రసంగం

మదరాసు, ఆగస్టు 8:—

మదరాసు యువజనసంఘంవారి నాల్గవ వార్షిక సమావేశము నిన్న ప్రొద్దున్న చేటుపటులో పచ్చయప్పకళాశాల భవనంలో డాక్టరు ఎం. ఎస్. ఆదిశేషయ్యగారి అధ్యక్షతక్రింద జరిగింది. సంఘానికి విద్యార్థులు చేయవలసిన సేవనుగురించి సభలో చర్చలు జరిగింది.

అధ్యక్షులు ప్రథమములో మాట్లాడుచుతాను కళాశాలలో చదువుకుంటున్న రోజులలోని సంఘస్థితికిన్ని యిప్పటి సంఘస్థితికిన్ని చాలా తేడావుందనిరి.

తరువాత ఎస్. రామనాథంగారి లాగ ఉపన్యసించిరి:—

"ఇప్పుడు భారతజాతికి నాయకులుగా వున్నతరం వారు చాలా పొరబాటులను చేశారు. వీరి హయాములో చాలా అవకతవకలు జరిగాయి. గనక వీరిని తోసి రాజని జాతీయనాయకత్వమును వశపరుచుకొనేదుకు యువజనులు సంసిద్ధులుగా వుండవలెను.

గాంధిమహాత్మునకు మతమే ముఖ్యతమము

గాంధిజీకి మతమే ముఖ్యతమము. ఆందువల్ల తానుచేసిన ప్రతిపనిలోను గాంధిజీ మతానికే ప్రాముఖ్యత నిచ్చాడు. ముస్లిములకు అపనమ్మకం కలగడానికిదే ముఖ్యకారణం. భారతజాతీయ ప్రధాననాయకుడు (గాంధీజీ) హిందువుగా వుండడము యీ నాయకునకు హిందూ మతముపట్ల అత్యధికమైన అభిమానం వుండడము యివి రెండే రాజకీయముగా భారత ముస్లిములను పార్టీ దేర్పడడానికి ముఖ్యకారణాలు. 25 యేళ్ళనుంచి కాంగ్రెసు వారు గాంధిమహాత్ముని నాయకత్వంకింద రాజకీయాలుపన్ను మతానికిన్ని అవినాభావసంబంధమును కలిగించివున్నారు. ముస్లింలీగువారు పాకిస్తానను కోరడాని కిదియే ప్రధానకారణం.

ఇపుడు భారత జాతీయవాదులందరన్ను పాకిస్తానుకు అంగీకరించక తప్పదు. ముస్లింలీగువారు పాకిస్తానను కోరడం న్యాయమే అన్న కారణంవల్ల వీరు దీనికి అంగీకరించకక్కరలేదు. తమ నాయకుడు తమ్మున తప్పు దారిని నడిపించినందుకు ప్రాయశ్చిత్తంగానే జాతీయవాదులు పాకిస్తానుకు అంగీకరించవలెను. ఇందువల్ల హిందువులున్ను ముస్లిములున్ను యిప్పుడు విడిపోక తప్పదు. గాని తిరిగి అతిశీఘ్రకాలలోనే యీ రెండు మతాలవారున్ను యేకీభవిస్తారన్న ఆశ వక్కటిమాత్రమే యింకా మిగిలివుంది.

మాతృభాషలకు ప్రాముఖ్యం

జాతిభేదం వర్ణభేదం మొదలైనవి వుండగూడదు. మాతృభాషలకు యిప్పుడు విపరీతమైన ప్రాముఖ్యత నిస్తున్నారు. ఈలాగ మాతృభాషలకు మహాన్నతి స్థానములనియ్యగూడదు తమ భాషల కిట్టి విపరీత ప్రాముఖ్యతనియ్యడంవల్లనే ఆంధ్రులకున్ను తమిళులకున్ను భాషలను గురించి వివాదమేర్పడ్డది. ఈ వివాదం యేర్పడకుండా వున్నయెడల మనుక మదరాసు రాష్ట్రంలో యేర్పడిన కాంగ్రెసు మంత్రివర్గంవారి విభాగాలు యింకా పదిరెట్లు అధికమైవుండేది. భూస్వాములు జమీందారులు సంస్థానాధిపతులు కోటీశ్వరులు కరీనులు మొదలైనవారి ప్రతిఘటించడానికి తగినంత స్థైర్యము జాతీయనాయకులు చూపించలేకపోయారు ఇదికూడా వక ముఖ్యమైన సమస్యయే.

అహింసకు పరిమితి

అహింస ఉపయోగకరమైనదేగాని దీనికి కూడా కొంత పరిమితివుంది. జాతీయనాయకులు యీ పరిమితిని గుర్తించి వుండలేదు అహింస అనగా సరియైనకారణాలను చూపించి నచ్చజెప్పడమే. రెండు పక్షాలవారికిన్ని సద్భావం వున్నయెడల మాత్రమే అహింస పనిచేస్తుంది. సద్భావం లేకపోతే అహింస పనిచయ్యదు. కాంగ్రెసువారు సత్యాగ్రహానికి కూడా లేనిపోని మహిమను ఆరోపించారు. దీనిలో దివ్యశక్తివుంది. గనుక అందరున్నుకూడా దీనికి లొంగిపోతారని వారు నమ్మడంకూడా గొప్ప దురదృష్టమే.

పరిశ్రమలను గురించికూడా జాతీయనాయకులకు చాలా విపరీతములైన అభిప్రాయాలే కలిగాయి. వీరు కుటీరపరిశ్రమలను (చేయిను) బలాత్కారంగా తిరస్కరించారు. దేశంలో పరిశ్రమలు అధికమైనయెడల పేదవారికి ముఖ్యంగా కార్మికులు నివసించడానికి ఆరోగ్య సౌకర్యములతో కూడిన ప్రదేశాలు మిక్కిలి అవసరాధ్యములుగానే వుంటాయి. దేశంలో పనిలేనివారి సంఖ్య చాలా అధికమవుతుంది. గనుక వర్గమునకు నిరంకుశాధికారం కలుగుతుంది. దానివల్ల చాలా అనర్థాలు కలుగుతాయి, అని వీరు భావించారు. పరిశ్రమల అభివృద్ధియే ధనికవర్గనిరంకుశత్వమని అనుకోవడంపొరబాటు. వ్యవసాయంలోకూడా ధనికవర్గం వుంది. ధనికవర్గంతో సంబంధం లేకుండానే దేశంలో గొప్ప గొప్ప పరిశ్రమలను యేర్పరచవచ్చును.

కాలం మారింది గనక నాయకులున్ను పద్ధతులున్ను కూడా మారకతప్పదు. ఇంతవరకు నాయకులుగా వుండినవారు దేశానికి చాలా గొప్ప సేవచేశారు, గాని వారు చాలా పొరబాటులను కూడాచేశారు. వారు చేసిన పొరబాటులను యువజనులు చేయకూడదు. వీటిని చేయకుండా వుండడమే గొప్ప లాభం. వెనుకటి నాయకుల పితిని యువజనులు సరిగా తెలుసుకోవలెను. వారు చేసిన సేవకంటే మిక్కిలి అధికమైనసేవను తాము చేయగలిగేందుకు వెనుకటి పద్ధతులను స్థైర్యంతో మార్చివేయవలెను.

సత్య అహింసల మూలకమైన స్వాతంత్ర్యము

నిర్మాణకార్యక్రమ ప్రాముఖ్యత

మహాత్ముని అభిప్రాయాలు

'రాట్నపారిశ్రామికుడు' అను పేరుతో ఒక రిట్లు వ్రాయుచున్నారు:—

సంపూర్ణ స్వరాజ్యసిద్ధికి కాంగ్రెసు వారులు చేయవలసియున్న సాధనవిధానమును నిర్ణయించి మహాత్ముడు గ్రంథస్థము చేసెను. 1941 సం॥రములో సేవాగ్రామమున కొందరు సహచరులు మహాత్ముతో చేసిన సంభాషణల సందర్భమున 13-12-41 తేదీన బార్డోలీ ఆశ్రమమున జరిగిన కాంగ్రెసుకమిటీ సభ ఎదుట నిర్మాణ కార్యక్రమమునకును స్వాతంత్ర్యోద్యమానికి గల పరస్పరసంబంధాన్ని వివరిస్తూ తన భావములను మహాత్ముడు వ్యక్తపరచెను. ఈభావములను తరచిచూచుటకు ప్రయత్నించినచో అందరికిని ప్రస్తుత కర్తవ్యము గోచరించును.

మహాత్ముడు ఈ క్రింది భావములను తెలిపియుండెను.

"మన నిర్మాణకార్యక్రమాన్నే సత్య అహింసల మూలకమైన పూర్ణస్వరాజ్య నిర్మాణ మనడం ఎక్కువ సమంజసం అహింసాపూర్వకమైన స్వాతంత్ర్య నిర్మాణం తప్పకుండా అసత్యమూలకంగా తయారవుతుంది అది చాలా విచారహేతువవుతుందని మన అనుభవం. నేటి యుద్ధములో ప్రతిదినమూ నశించిపోతూవున్న సత్య, ధన, ప్రాణాలవిలువను ఆలోచించండి.

సత్యము అహింసలమూలకమైన పూర్ణస్వరాజ్యమంటే జాతి, మత, వర్ణవిభేదం లేకుండా ప్రతివర్గానికి కూడా స్వాతంత్ర్యం లభించడమన్నమాట. ఈ స్వాతంత్ర్యమనేది "యెవరికి వారే" అన్నమోస్తరు స్వాతంత్ర్యంకాదు. ఇది పరస్పరమూ ఒకరిపైన ఒకరు ఆధారపడి ఉండదగిన స్వాతంత్ర్యం.

పాఠకులు ఒక్కసారి మన నిర్మాణ కార్యక్రమాన్నిగూర్చి మనస్సులో ఆలోచనచేసుకోండి. దానిని పూర్తిగా ఆచరణలో పెట్టడంవల్ల మనము కోరే స్వరాజ్యం గాస్తవరూపము కాగలదని తెలుస్తుంది.

రాంసా మూలకమైన స్వాతంత్ర్యము

ఇక హింసామూలకమైన స్వాతంత్ర్యాన్ని గురించి సరిగా వివరించడానికి గానీ అహింసించడానికి గానీ వీలేలేదు. అటువంటి స్వాతంత్ర్యంలో ఎవరెక్కువ కట్టిగా పనిచేయగల్గితే వారిది పైచెయ్యి అవుతుందనే సంగతి వేరే చెప్పనక్కరలేదు. అందులో సమానత్వ మనేదే అసంభవం. శక్తికసమత కానీయండి, మరొకటి కానీయండి.

అహింసాయుత స్వరాజ్యసంపాదనా ప్రయత్నములో నిర్మాణ కార్యక్రమానికి ప్రాధాన్యతగూర్చి మిమ్ములను ఒప్పించడమే నా యిప్పటి కర్తవ్యం.

స్వాతంత్ర్యోద్యమంలో నిర్మాణకార్యక్రమం భాగంగా ఉండదగినదా అని యిందులో యే అంశాన్ని గూర్చి కూడా పాఠకులు హర్షధ్వనిచేయకుందురుగాక. అహింసతోగానీ, స్వాతంత్ర్యంతోగానీ ముడిపెట్టకుండానే చాలామంది చాలాపెద్దపనులూ చిన్న పనులూకూడా చేస్తారు. అప్పుడు-ఆ పనులకు వారనుకునే విలువమాత్రమే వాటికుంది. ఒక మనిషి కూలూలు పొరుడుగా కూలిచేసి ఎవరూ లక్ష్యపెట్టరు. అతడే సేనానాయకుడుగా యున్నప్పుడు అనేక లక్షలమంది ప్రాణాలు అతనిచేతులలో వుంటాయి, కాబట్టి గొప్పవాడుగా పరిగణింపబడుతాడు. అదేవిధంగా మనరాట్నపు పేద వితంతువు చేతులలోనో వుంటే కానులు సంపాదించుకొనే పనిమట్టవుతుంది. ఏ జవహరులాలు చేతులలోనోవుంటే భారత స్వాతంత్ర్య సంపాదనా సాధనమవుతుంది. స్థానాన్నిబట్టి దానిశాశక్తి ప్రతిష్ఠలు లభిస్తవి. ఇది నా అభిప్రాయం. ఇదే చిన్న అభిప్రాయమే కావచ్చును. నిర్మాణ కార్యక్రమంలేనిస్వతంత్రోద్యమం ప్రారంభించడమంటే పక్షవాతంవచ్చిన చేతితో ఎరుపత్తి పూనుకోవడంలాగ కనుపిస్తుంది.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

బళ్లారిపురపాలకసంఘం

బళ్లారి, ఆగస్టు 6:—

నిన్న సాయంత్రము బళ్లారి పురపాలక సంఘసమావేశము జరిగెను. డి. ఏ. రవూఫ్ గారధ్యక్షతవహించిరి.

గతసంవత్సరపు నివేదికను సమర్పించుటకు కమీషనరైన, కె. వెంకటాద్రి చౌదరిగారు పురపాలకోద్యోగులకు ధరల హెచ్చుభత్య మివ్వకపోవుటచేత వారికి కష్టమెక్కువైనదనియు, కావున ప్రభుత్వమువారి సూచన మేరకు పన్నులను హెచ్చించి, వారికి భత్యము నివ్వవలెననియు సూచించిరి గవర్నమెంటు వారికి కానీలు వారు పెట్టుకొనిన అడ్వాన్సు విజ్ఞాపన ఇంకనూ వుంజారు కాలేదని ఛేర్మన్ గారు తెలిపిరి. తిమ్మప్పగారు వర్తకులపై అధిక లైసెన్సుఫీజు నివ్వనందుల కారంభింపబడిన ప్రాసిక్యూషనులను నిలిపివేయవలెనని కాన్సు సరముగా కోరిరి.

కమీషనరుగారు, అట్లు ఒకసారి ప్రాసిక్యూషనుల నపసంహరించినచో, మరల ప్రారంభించుటకు వీలులేదు కాన, గవర్నమెంటువారి అభిప్రాయము వచ్చువరకూ నాయిదామాత్రము తీసికొనబడినదని చెప్పిరి

నెల్లూరుజిల్లా వ్యవసాయదారుల సంఘము

నెల్లూరు, ఆగస్టు 6:

పై సంఘము కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు:—

జూలై 29 వ తేదీన చెన్నరాష్ట్రవ్యవసాయదారుల సంఘమునకు చేరిన నెల్లూరు జిల్లా సభ్యులు జిల్లా బోర్డు కార్యాలయములో సమావేశమై నూతన కార్యవర్గమును ఎన్నుకొనిరి. రా॥ సా॥ ఎ. గోవిందరెడ్డి అధ్యక్షులు, ఎస్. సుబ్బరామిరెడ్డి, ఎం. సుబ్బారెడ్డిగారలు ఉపాధ్యక్షులు, ఆనం శేషారెడ్డిగారు కార్యదర్శి రా॥ సా॥ గోవిందురెడ్డిగారు కేంద్రసంఘమునకు నెల్లూరు జిల్లా శాఖనుండి కార్యవర్గమున ప్రాతినిధ్యము వహించ ఎన్నుకొనబడిరి.

నెల్లూరుజిల్లాలో చిన్న ప్రాజెక్టులను గూర్చి విచారించవలెననియు, నెల్లూరు జిల్లాలో గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసరను ఒక ధాన్యము ప్రోగు చేయు కమీషనరు నరుపకమన్నన్నట్లే జిల్లాలలో స్వేచ్ఛావాణిజ్యమును జరుపవలెననియూ, జిల్లాలో కాలాటికి విపరీతంగా జనసంఖ్య పెరిగించుచున్నదనియూ, కాన అరికట్టవలెననియూ, కంట్రోలు ధరలకన్నా కేంద్రములలో వ్యవసాయపరికరాల విక్రయశాలలు ఏర్పరచవలెననియు తీర్మానించిరి.

శ్రీ॥ శ్రీ॥ బాళ్లూరి నారయ్యశ్రేష్ఠిగారు

పెద్దాపురం, ఆగస్టు 8:—

నిన్న సాయంకాలము స్థానిక వర్తక ప్రముఖులు భూస్వాములు శ్రీ బాళ్లూరి నారయ్యగారు తమ 80 వ ఏట కాలధర్మము నొందిరి. వీరు అర్యవైశ్య సత్రములో ఒక పెద్ద మీటింగు హాలును కట్టించిరి.

దొంగతనముగా వల్లమందు అమ్మకం

తెనాలి, ఆగస్టు 8:—

సైజాంసుండి వన్నపనేని సుబ్బయ్య అనాడు 80 తులముల వల్లమందును తీసికొని వచ్చి దొంగతనముగా అమ్మబడు ప్రయత్నించుచుండగా ఎక్సైజు సబ ఇన్స్పెక్టరు కె. యల్ లక్ష్మీనారాయణ చౌదరిగారు పడమ సుబ్బయ్యను వల్లమందుతో పాటు అరెస్టుచేసి పట్టుకొని గుంటూరు సబ్ జైలులో నుంచిరి.

వెనుకొండ

ఆగస్టు 4:—స్థానికబోర్డు ప్రీడల్ స్కూలు ప్రధానోపాధ్యాయులగు శ్రీ ఎ. ఎస్. కృష్ణరావుగారిని, ముదిగుబ్బకు మార్చిరి వారిస్థానమునకు శ్రీ కట్లూరు అహోబలరావుగారు నియమింపబడిరి.

కడప

ఆగస్టు 6:—స్థానిక సీతారామ భక్త సమాజ యాజమాన్యము క్రింద శ్రీమద్భాగవత పురాణ కాలక్షేపము జిల్లాసెంట్రల్ బ్యాంకుపద్ద జరిపి, సుమారు 4000 మంది బీదలకు అన్నదానము చేయబడెను.

విజయనగరం

ఆగస్టు 6:—నిన్నటి సాయంకాలం నారాయణంవారి సత్రంలో డిప్యూటీ తహసీల్దారు శ్రీ సి. అప్పల నరసయ్యగారి బదిలీ సందర్భమున విజయనగరం బారు ఎసోసియేషను సభ్యులు శ్రీ గుండాల బదరీనారాయణగారు అల్పాహారము జరిపిరి న్యాయవాదులు, డాక్టర్లు, పురప్రముఖులు హాజరైరి.

నారాయణవరం

ఆగస్టు 7:—ఆగస్టు 13 వ తేదీ పుష్కరస్నానాదు వరలక్ష్మీ వ్రతోత్సవ సందర్భమున నారాయణవరం శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామికిన్ని శ్రీ పద్మావతి తాయారమ్మకున్ను అభిషేకము పూజ నిత్యోత్సవము జరుగబడు నని శ్రీ చివుకుల సుబ్బయ్యశాస్త్రిగారు వ్రాయుచున్నారు.

స్థానిక వార్తలు

ఉద్యోగమార్పులు

మద్రాసు, ఆగస్టు 9:—

ఖా. బ, జె. అబ్దుల్ రహీమానుగారు కడపజిల్లా పోలీసు సూపరింటెండెంటుగ నియమింపబడిరి.

యల్. యం. యఫ్. బారటుగారు బెజవాడ సూపరింటెండింగు ఇంజనీరుగ నియమింపబడిరి.

ఖా. సా., మహమ్మదు జియఉద్దీను సాహేబుగారు, జిల్లా పోలీసు సూపరింటెండెంటుఆఫ్ బరు 1/వ తేదీనుండి పించను గైకొనేముందు శలవొసంగబడిరి.

రాకపోకలు

అడ్వయిజరు స్ట్రాతీగారు నిన్నరాత్రి ఉదకమండలం వెళ్లారు.

సివిల్ సప్లయిస్ కమిషనరు సి. వి. డబ్ల్యు. స్కాట్ బ్రౌన్ గారు గతరాత్రి ఢిల్లీ నుంచి వచ్చారు.

ప్రొవిన్షియల్ రేషనింగ్ ఆఫీసరు బోస్టన్ గారు ఉదయం నాగపూరు వెళ్లిరి.

సర్ జాన్ షీ, సి, డబ్ల్యు. ఆయర్సు, హెచ్. గ్రీన్ ఫీల్డు రెవెన్యూబోర్డు సభ్యులు రాత్రి ఢిల్లీ వెళ్లిరి.

అన్నామలై స్నాతకోత్సవం

అన్నామలై విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసం నవంబరు 30 వ తేదీన సర్ ఆర్. కె. షణ్ముగంచెట్టిగారు ఇస్తారు.

సినీమాతార వివాహం

ధర్మపత్ని, కృష్ణప్రేమ, వరవిక్రయం మున్నగు తెలుగు చిత్రాలలో నటించి ప్రఖ్యాతిగాంచిన సినీమాతార శ్రీమతి భానుమతికి (ఒంగోలు) అసిస్టెంటు డైరెక్టరు టి రామకృష్ణరావుగారికి నిన్నటిదినం మద్రాసు బైరాగిమఠంలో వేదవిధిగా సంస్కారవివాహం జరిగెను. అటుపిమ్మట మాధవరావు హోటలులో విందుభోజనము ఇస్తాగోష్ఠి ఆశీర్వాదాలు జరిగినవి. పెక్కుమంది ప్రముఖులు మిత్రులువచ్చి వధూవరులను ఆశీర్వదించిరి.

కలకత్తా మెయిలు

బి. యన్. రైల్వేలైను నందేర్పడిన గండ్లు సరిచేయబడినందున నిన్న రాత్రి మద్రాసు మెయిలులైలు సరాసరి నడచునని వార్త వచ్చెను. నిన్న రాత్రి యిక్కడనుండి పోయిన మెయిలు, సరాసరి కలకత్తా పోవును. నిన్న నేడు మద్రాసు వచ్చిన మెయిలు బండ్లు వాల్తేరు నుండి మాత్రమే వచ్చినవి.

యుద్ధఋణపత్రాలు—వ. గో. జిల్లాబోర్డులనిర్ణయాలు

పశ్చిమగోదావరి జిల్లాబోర్డు ఉద్యోగులు నిర్ణీత దామాపాప్రకారం 8 లక్షల రూప్యముల విలువగల ఋణపత్రాలను కొనవలయునని జిల్లాబోర్డు వార్కమిటివారు తీర్మానించినట్లు ఆగస్టు 8 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటింపబడెను.

20 రూప్యములకన్న ఎక్కువ జీతములు పొందు బోర్డు ఉద్యోగులు యుద్ధపు సర్టిఫికేటులు, బాండులు కొనవలయునని సలహా ఇచ్చుటకు మాత్రము తీర్మానింపబడెననియు నీనివల్ల వసూలుకాగల మొత్తం 25 కోటి రూప్యములేకాని 8 లక్షల రూప్యములు కాదని ప. గో. జిల్లాబోర్డు అధ్యక్షులు వ్రాయుచున్నారు.

ప్రావిడెంటు ఫండు నిలవయొత్తం లక్ష 25 వేల రూప్యములకు యుద్ధపు బాండులు కొనవలయునని తీర్మానింపబడినట్లు కృష్ణా బోర్డు అధ్యక్షులు వ్రాయుచున్నారు.

ఉపాకర్మ నిర్ణయము

అహోబలమఠం కార్యకర్త శ్రీ చిలకూరు వెంకట రాఘవాచార్యులుగారు, ఉపాకర్మ ఏనాడు జరుగవలయునను విషయమై అహోబల మఠాధిపతిగారు తెలిపిన క్రింది నిర్ణయమును ప్రకటనకై పంపుచున్నారు:—

యీ స్వభానువాసర సంవత్సర ఆషాఢ శుద్ధ పూర్ణిమా శనివారం గురుమౌఢ్యదోషం కాబట్టి శ్రీమదహోబిలమఠాధీశుడైన పంకుడు స్వకక్షస్థానమైన సింహరాశి గతుడైయుండుటవల్ల శక్తిహీనుడగుటయు దోషము.

శ్రావణ శుద్ధ పూర్ణిమనాడు గ్రహణదోషము. భాద్రపద శుద్ధ పూర్ణిమనాడు సంక్రమణదోషము గనుక 'కాలత్రయేపి దోషశ్చేచ్ఛ్రావణ్యామేవ కారయేత్' మూడు కాలములయందును దోషము సంభవించినయెడల శ్రావణమాసములోనే ఉపాకర్మ చేయవలయు పసే ప్రమాణానుసారముగా శ్రావణపూర్ణిమా ఆదివారమునాడే ప్రథమోపాకర్మ ద్వితీయోపాకర్మ ఇవి రెండును చేయవలయును. మధ్యాహ్నం 3 ఘంటలలోగా కాండఋషిత్రిపూజ భోజనాదులు చేయవలయును. మరునాడు గాయత్రీ జపము చేయవలెను. ప్రాయశ్చిత్తము చేసి ప్రథమోపాకర్మ చేయవలయును.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 9:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు లోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం	మెషిప్పు	ఆఫీసురకం
,, ,, ,,	88-8-0	84-7-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం స్టాకులేదు

ఎక్స్పెల్లర్	166-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	15-4-9
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వ రకం	195-0-0

చక్కెర

కాన్పూరు	48-15-3	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 9 — 1-0 గం.

పసరను 1-కి	(తోకు ధర)	53-0-0
పసరను 1-కి	(చిల్లర ధర)	53-4-0
పెట్లా బంగారు	(తులం)	74-0-0
గోల్డు మూసా తులము 1-కి		73-8-0
సీసు వెండి తులము 100-కి	(రెడి)	109-0-0
వెండి తులం 1-కి		1-1-9

తూ. గో. ఆంధ్రమహాసభ సమావేశం

ఆయూరు, ఆగస్టు 9:—

తూర్పు గోదావరిజిల్లా ఆంధ్రమహాసభ సమావేశ ఆహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ నరసింహదేవర సత్యనారాయణ గారిట్లు వ్రాస్తున్నారు.

తూర్పు గోదావరిజిల్లా ఆంధ్రమహాసభ సమావేశం శ్రీ చెరుకువాడ నరసింహంపంతులుగారి అధ్యక్షతను ఆలమూరు పంచాయితీ సత్రంలో 5-9-1948 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగును. శ్రీ కె. పున్నయ్యశాస్త్రిగారు సభను ప్రారంభింతురు.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి.

ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందువలన మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించవలసినది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

ఉచితము

బంగారం ప్రియంకావటంవల్ల లాహోరు ఫాన్సీ న్యూగోల్డు వర్కువారు, తమచే తయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూగోల్డు ఆభరణాలను తయారుచేసి ప్రజల కోరికన యీజీర్చిరి. అందుకని ప్రతి సామాన్యమనిషి వివాహాది శుభకార్యాలకు అసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు యీ ఆభరణాలను ధరించి, ఆడంబరంగా నుండవచ్చును. నెలకు రు. 50 మొదలు రు. 200 పైన, ప్రతిపట్టణంలోను ఏజెంట్లు కావలెను. ఒకజత గాజులు, ఒకజత కమ్మలు, రెండు ఉంగరాలు, ఒక తాయిత్తు, రు. 6 పంపితే కాంపిల్సుగా పంపబడును. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడును. ఏజన్సీమరతులు, క్యాటలాగు ఉచితము. 4 (2-80)

FANCY NEW GOLD WORKS,
Post Box 282, (A. P, M) Lahore

ఇండియన్ బ్యాంకు
లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్తు బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురశువాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిస్యూచేయబడి చందాచేయ
బడిన మూలధనము రు. 60,00,000
కెల్లించిన మూలధనము
30-6-48) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- ల నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

గనోక్వెల్
అన్ని రోగాలకు
అన్ని చోట్ల దొరకును.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

కొద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడండి.

— అనుభవ —
హోమోపతి పశువైద్యచింతామణి

గ్రంథకర్త:-డాక్టరు బి. యల్. నారాయణరావు. ఆంధ్రభాషలో వెలువడిన ప్రథమ పశువైద్య గ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలే గాక ఆయుర్వేద, అల్లోపతి, చికిత్సలును తెలుపబడినవి. ఇయ్యది హోమోపతి మెడికల్ కాలేజి వారి పాఠ్యగ్రంథము. దీని వెల రు 4-0-0 లు. హోమోపతి మెడికల్ హాల్, చోడవరం. S. O. కింతాడగోటపాకుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

హిందుస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ
(లిమిటెడ్.)
ప్రధాన కార్యాలయము: మచిలీపట్టణము
నూతన పాలకవర్గము

శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు, కృష్ణాపత్రికా సంపాదకులు, బందరు, మేనేజింగు డైరెక్టరు.

ఇతర డైరెక్టర్లు

శ్రీ రాజా యార్లగడ్డ రామకృష్ణప్రసాద్ బహద్దర్ జమీందారుగారు బి. ఏ. (ఆనర్సు) బి. ఎల్. అడ్వకేటు, త్యాగరాజనగరం, మద్రాసు.
శ్రీ భోగరాజు వెంకటరత్నంగారు శ్రీకరటరీ, భారతలక్ష్మీబ్యాంకు లిమిటెడ్, బందరు.
శ్రీ పోతరాజు హనుమంతరావుగారు, బి. ఏ. బి. ఎల్. బందరు.
శ్రీ పొట్నూరి స్వామిబాబుగారు, మర్చంటు అండ్ బ్యాంకరు నరసన్నపేట, విశాఖపట్టణంజిల్లా.
శ్రీ కొల్లూరి సూర్యప్రకాశరావుగారు బి.ఏ. వకీలు, రాజమండ్రి, తూ. గోదావరిజిల్లా.
శ్రీ మోటమర్రి లక్ష్మీనారాయణ గారు ప్రెసిడెంటు, భారతలక్ష్మీబ్యాంకు లిమిటెడ్, బందరు.
శ్రీ చావలి శంకరశాస్త్రిగారు బి. ఏ. వకీలు, బందరు.

పట్టాదార్ల తరఫున డైరెక్టర్లు

శ్రీ డా॥ జంధ్యాల దక్షిణామూర్తిగారు, ఎల్. ఎం. పి., ఎల్. టి. ఎమ్. గవర్నరుపేట, బెజవాడ.
శ్రీ అడపా శ్రీరాములు నాయుడుగారు, భూస్వామి, బందరు.
శ్రీ చాపరాల కృష్ణబ్రహ్మంగారు, భూస్వామి, శిరిపురం, గుంటూరుజిల్లా
తల్లాప్రగడ రామారావు, జనరల్ మేనేజరు.

ప్యాసింగ్ షో

సిగరెట్లు మంచి టానిక్కు. అవి అలసిన నరాలను త్వరలో ఉపశమింపజేసి, హాయిని గల్గించి, ఆరోగ్యాన్ని వృద్ధిచేయును.

ప్యాసింగ్ షోవల్ల మీరు యెక్కువ ఆనందం అనుభవించగలరు.

10 సిగరెట్లు
2½ అణాలు.

నాణ్యమైన ఆకు, ఆధునికమైన యంత్రాలు, పదునుచేయుటకు నిపుణులైన పనివారు, ఆరోగ్యశాస్త్రాను గుణ్యముగా తయారింపు యివన్నీ కలిసి ప్యాసింగ్ షో వాడువారికి ఆరోగ్యము ఆనందము చేకూర్చును.

PSC/79

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.